జాతీయ దినపత్రిక
Postal Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :115 పేజీలు 8 వెల : 5 బుధవారం 28 జనవరి 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489




## బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు

నార్త్ బ్లాక్‌లో హల్వా వేడుకలు

పాల్గొన్న ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్




## యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు

నిందితుల ఆస్తులు వేలం వేసి, బాధితుకలు పరిహారం

సుప్రీం చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ కీలక ఆదేశాలు



## బొబ్బిలికి సమీపంలో ఏనుగుల మంద

అందోళన వ్యక్తం చేస్తున్న ప్రజలు

బొబ్బిలి:విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఏనుగులు స్వైరవిహారం చేస్తున్నాయి. దిబ్బగుడ్డివలస, రాజుపేట, సీతయ్యపేట గ్రామాల పరిధిలో సంచరిస్తున్నాయి. పిల్ల ఏనుగులతో కలిపి 8 ఏనుగులు పొరుగున ఉన్న పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం, మక్కువ మండలాల సరిహద్దు నుంచి బొబ్బిలి పట్టణ సమీపానికి వచ్చేశాయి. మూడు రోజులుగా మొక్కజొన్న పంటను, రైతులు కళ్లాల్లో నిల్వచేసిన ధాన్యం బస్తాలను ధ్వంసం చేస్తుండడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగులకు ఆహారం దొరకకపోవడం, విశాఖ-రాయపూర్ వెళ్లే రైళ్ల రాకపోకల శబ్దాలతో ఏనుగులు ఇక్కడి నుంచి కదలడం లేదని అటవీ అధికారులు తెలిపారు.




## యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

**లోకేశ్‌కు అభినందనలు తెలిపిన మంత్రులు, పార్టీ నేతలు**

**పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు**

టిడిపిలో కార్యకర్తలే అధినేతలు యువతకు పార్టీలో సముచిత స్థానం అన్ని పదవుల్లో సామాజిక న్యాయసూత్రం

పార్లమెంటరీ కమిటీ శిక్షణ తరగతుల్లో లోకేశ్



# సాధారణ పార్టీ నేతలా చంద్రబాబు

## శిక్షణా తరగతులకు అందిరతో పాటు హాజరు

అమరావతి: టిడిపి కార్యాలయంలో అరుదైన దృశ్యం ఆవిష్కృతమయ్యింది. శిక్షణా తరగతులకు హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు అందరితో పాటు పాఠాలు విన్నారు. సామాన్య కార్యకర్తలానే సీఎం చంద్రబాబు పార్టీ శిక్షణ తరగతుల్లో కూర్చొని పాఠాలు విన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన పార్లమెంట్ కమిటీ వర్క్‌షాప్‌లో తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు పాల్గొన్నారు. వర్క్ షాప్ జరుగుతున్న గదుల్లోకి వెళ్లిన అధినేత.. నేతల మధ్య కూర్చొని శిక్షణ తరగతులను ఫాలో అయ్యారు. నూతనంగా ఎంపికైన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులకు మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి చంద్రబాబు హాజరయ్యారు. నాయుకులు చెప్పేది శ్రద్ధగా విని.. వర్క్ షాప్ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇవాళ ఉదయం నుంచి పార్టీ కార్యాలయంలోనే ఉన్న మంత్రి నారా లోకేష్.... ప్రతి గదిలోకి వెళ్లి వర్క్ షాప్‌లోని అన్ని బృందాల సభ్యులతో ముచ్చటించారు. 25 పార్లమెంట్ కమిటీల నుంచి 1050 మంది కమిటీ సభ్యులు వర్క్ షాప్‌నకు కు హాజరయ్యారు. నాలుగున్నర దశాబ్దాల పార్టీ ప్రయాణం, పార్టీ భావజాలం, క్యాడర్ మేనేజ్‌మెంట్, కార్యకర్తలు ప్రాధాన్యం వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహించారు. కూటమి ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, విజన్ ప్రణాళికలు, అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధి వంటి అంశాలపై జరిగిన వర్క్‌షాప్‌లో సీఎం పాల్గొన్నారు.




## పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

అఖిలపక్షం నిర్వహించిన కేంద్రం

వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




## దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు

తాను విద్యామంత్రి అయితే వాటిని మూయించేస్తా

నల్లగొండలో ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ప్రభుత్వ స్కూలు నిర్మాణం

8కోట్లతో అత్యాధునికంగా నిర్మించామన్న కోమటిరెడ్డి




## భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం

**ప్రజలకు అత్యుత్తమ సేవలే లక్ష్యం**

**ఒప్పందం కుదిరిందన్న ప్రధాని మోడీ**

**వాణిజ్య ఒప్పందంతో తగ్గనున్న స్కాచ్, కార్ల ధరలు**

ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా

- ఫిబ్రవరి 11న పోలింగ్...
- 12 అవసరమైతే రీపోలింగ్
- ఫిబ్రవరి 13న కౌంటింగ్ ..అదేరోజు ఫలితం వెల్లడి
- 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల ఎంపిక
- నేటినుంచే నామినేషన్ల స్వీకరణ..30 వరకు గడువు

2లో..



31న నామినేషన్ల పరిశీలన...ఫిబ్రవరి 3 వరకు ఉపసంహరణ వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్ షెడ్యూల్ ప్రకటించిన కమిషనర్ రాణి కుముదిని




## రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

మంత్రులతో మాట్లాడే వరకు నిర్ణయం తీసుకోవద్దు

అధికారులను హెచ్చరించిన కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి

మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

ఉదయం

# యువగళం పాదయాత్రకు మూడేళ్లు పూర్తి



అమరావతి: యువగళం పాదయాత్ర ప్రారంభించి మూడేళు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. మంగళవారం ఉదయం పార్టీ కార్యాలయానికి చేరుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. యువగళం పాదయాత్ర మూడేళ్ల సందర్భాన్ని గుర్తుచేస్తూ లోకేశ్‌తో కేక్ కట్ చేయించి సంబరాలు చేసుకున్నారు. ఏపీ రాజకీయాల్లో యువగళం పాదయాత్ర గేమ్ ఛేంజర్‌గా నిలిచిందని ఆ పార్టీ నేతలు కొనియాడారు. రాష్ట్రంలో కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజా చైతన్యమే లక్ష్యంగా యువగళం సాగిందని గుర్తుచేసుకున్నారు. 2023 జనవరి 27న కుప్పంలోని శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత ప్రారంభమైన యువగళం పాదయాత్ర.. 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మున్సిపాలిటీలు/ మండలాలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్ల మేర కొనసాగింది. లోకేశ్ పాదయాత్ర నిర్వహించిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 స్థానాల్లో కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఈ యాత్ర విజయానికి నిదర్శనంగా నిలిచింది. లోకేశ్‌కు రాష్ట్ర పార్టీ అధ్యక్షుల్లు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, సోమిరెడ్డి, యార్లగడ్డ వెంకట్రావు, ఉగ్ర నరసింహారెడ్డి, గణబాబు, ఆదిరెడ్డి వాసు, ఎంఎస్ రాజు, ఎమ్మెల్సీలు భూమిరెడ్డి, వేపాడ, గ్రీష్మ, కార్పొరేషన్ ఛైర్మన్లు, తదితరులు అభినందనలు తెలియజేశారు. పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో లోకేశ్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు మహిళా మంత్రులు అనిత, సవిత. ఈ సందర్భంగా పాదయాత్ర ప్రారంభం నాటి స్మృతులను నేతలు గుర్తుచేసుకున్నారు. నేడు ప్రజలు సంతోషంగా, ప్రశాంతంగా ఉండటానికి యువగళం పాదయాత్రది ప్రధాన పాత్ర అని మంత్రులు అన్నారు. ఎన్నో నిర్బంధాలు, ఆటంకాలను తట్టుకుంటూ, ప్రభుత్వ అవమానాలను భరిస్తూ.. ప్రజల కోసం నాడు లోకేశ్ పాదయాత్ర కొనసాగించారని తెలిపారు. నేడు తమకు పదవులు వచ్చాయంటే అందుకు కారణం కూడా యువగళం పాదయాత్రే అని మంత్రులు వెల్లడించారు.

# మోగిన తెలంగాణ మున్సిపల్ నగారా



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. 116 మున్సిపాలిటీలు, 7 మున్సిపల్ కార్పొరేషన్లకు సంబంధించి 2026 సాధారణ ఎన్నికల షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని అధికారికంగా విడుదల చేశారు. ఫిబ్రవరి 11న పోలింగం నిర్వహిస్తారు. రీ పోలింగ్ అవసరమైన చోట్ల 12న జరుపుతారు. వెంటనే ఎన్నికల కోడ్ అమల్లోకి రాగా, నేటినుంచే నామినేషన్ల స్వీకరణ మొదలు కానుంది. ఈ ఎన్నికల పక్రియ ద్వారా మొత్తం 52 లక్షల 43 వేల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ప్రజాస్వామ్య పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కమిషనర్ ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈ నెల 28వ తేదీ బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. అభ్యర్థులు తమ నామినేషన్లను జనవరి 30వ తేదీ సాయంత్రం 5:00 గంటల వరకు దాఖలు చేయవచ్చు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన చేపట్టి, అదే రోజు సాయంత్రం అర్హత పొందిన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3వ తేదీ మధ్యాహ్నం 3:00 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అనంతరం తుది బరిలో నిలిచే అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తారు. అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీసు కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఈసీ రాణికుముదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. షెడ్యూల్ మేరకు 28 నుంచి నామినేషన్ల పక్రియ ప్రారంభం

అవుఉతంది. 30తో నామినేషన్ల స్వీకరణ గడవు ముగియనున్నది. 31న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన అనంతరం అర్హత పొందిన వారి జాబితా ప్రకటిస్తారు. ఫిబ్రవరి 3.. నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు కాగ,ఫిబ్రవరి 11న పోలింగ్ నిర్వహిస్తారు. రీపోలింగ్ ఎక్కడైనా ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహిస్తారు. ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితం ప్రకటిస్తారు. ఫిబ్రవరి 16న మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక జరుగుతుంది. ఫిబ్రవరి 16న కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక చేపడతారు. మున్సిపల్ ఎన్నికల్లో

53 లక్షల మందికి పైగా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు



న్యూఢిల్లీ: బడ్జెట్ సమావేశాల్లో అన్ని విషయాలపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అఖిలపక్ష భేటీలో కేంద్రం స్పష్టం చేసింది. అయితే చర్చకు అనుసరించాల్సిన తీరులో ముందుకు రావాలని కూడా సూచించింది. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతనమంగళవారం అఖిలపక్షభేటీ జరిగింది. సమావేశానంతనం వివరలాను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మీడియాకు వెల్లడించారు. అయితే 'వీబీ జీ రామ్ జీ' చట్టంపై చర్చ జరగాలన్న ప్రతిపక్షాల డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో రివర్స్ గేర్ వేసి.. గతంలోకి వెళ్లలేమని, అది అసాధ్యమని పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. ఏదైనా ఒక్కసారి చట్టరూపం దాల్చాక దానిని పాటించాల్సిందేనన్నారు. ఈ నెల 28 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేంద్రం మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించింది. రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ భేటీకి అధ్యక్షత వహించారు. ఆయా అంశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సమావేశం అనంతరం కిరణ్ రిజిజు మీడియాతో మాట్లాడారు. అయితే, బ్జడెట్ సమావేశాల నేపథ్యంలో.. ప్రజాసమస్యలను లేవనెత్తేందుకే ఎన్నికయ్యారని, వారికి భావప్రకటనా స్వేచ్ఛ ఉంటుందని, కానీ.. ఇతర సభ్యులు చెప్పేది వినడం కూడా బాధ్యతేనని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగం అనంతరం సమావేశాల అజెండా పంచుకుంటామని చెప్పారు. సమావేశంలో తెలుగు రాష్ట్రాల నుంచి కెఆర్ సురేశ్ రెడ్డి, లావు కృష్ణదేవరాయలు, పిల్లి సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు. సంబంధిత అంశాలపై చర్చలు జరపడమనేది నియమమని చెప్పారు.

మోదీ ప్రభుత్వం ఎప్పుడూ నియమాలు, నిబంధనలను ఉల్లంఘించలేదన్నారు. రాజ్యాంగం ప్రకారం నడచుకుంటామని చెప్పారు. ఎంపీలంతా

# భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్యం



న్యూఢిల్లీ: భారత్–ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. భారత్–ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్– 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్ గురించి మాట్లాడారు. ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్ ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొదించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుందని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్‌డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా–ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు. ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్‌కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం అని వెల్లడించారు. భారత్– యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం పూర్తయింది. 18 సంవత్సరాల నిరీక్షణ తర్వాత భారతదేశం, యూరోపియన్ యూనియన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదరడం వైన్, విస్కీ ప్రియులు, లగ్జరీ కార్ల అభిమానులకు ఆనందాన్ని ఇస్తోంది. ఈ ట్రేడ్ డీల్ ద్వారా భారతీయ వస్తువులకు యూరోపియన్ మార్కెట్ల తలుపులు తెరుచుకుంటాయి. యూరప్ నుంచి దిగుమతి అయిన వస్తువులు భారతదేశంలో చౌకగా లభిస్తాయి. ఈ ఒప్పందాన్ని 'అన్ని వాణిజ్య ఒప్పందాలకు తల్లి' అని యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్ అభివర్ణించారు. ప్రస్తుతం యూకే నుంచి భారత్‌కు దిగుమతి అవుతున్న స్కాచ్ విస్కీ, జిన్‌పై 150 శాతం సుంకాలను విధిస్తున్నారు. తాజా ఒప్పందం నేపథ్యంలో ఆ సుంకాలు 20 శాతానికి తగ్గుతాయి. అయితే దీనిని వెంటనే కాకుండా 5–10 సంవత్సరాల కాల వ్యవధిలో అమలు చేస్తారు. దీంతో యూరప్‌నకు చెందిన ప్రీమియం జిన్‌లు, వైన్, వోడ్కాలు చౌకగా లభిస్తాయి. అలాగే భారతీయ మద్యానికి కూడా ఈయూ సభ్య దేశాలలో పన్ను మినహాయింపులు లభిస్తాయి. మెర్సిడెస్, బీఎమ్‌డబ్ల్యూ, ఆడి వంటి యూరోపియన్ కార్లకు ప్రస్తుతం 100 శాతం పన్నులు విధిస్తున్నారు. ఒప్పందం తర్వాత ఆ పన్నులు నిర్ణయించిన కాల వ్యవధిలో పది శాతానికి తగ్గుతాయి. అయితే రూ. 25 లక్షల కంటే తక్కువ ధరకు అమ్ముడుపోయే అవకాశం ఉన్న కార్లను మాత్రం భారత్‌కు ఈయూ ఎగుమతి చేయదు. భారత ఆటోమొబైల్ పరిశ్రమను రక్షించడానికి ఈ నిబంధన పెట్టారు. యూరప్ నుంచి దిగుమతి అయ్యే కేన్సర్, ఇతర తీవ్రమైన అనారోగ్యాల చికిత్సలో ఉపయోగించే మందుల ధరలు కూడా తగ్గుతాయి. అలాగే యూరప్ నుంచి భారత్ దిగుమతి చేసుకునే వైద్య పరికరాల ధరలు కూడా తగ్గుతాయి.యూరప్ నుంచి దిగుమతి చేసుకునే

విమానాల విడి భాగాలు, మొబైల్ ఫోన్లు, హైటెక్ ఎలక్ట్రానిక్ వస్తువులపై సుంకాలు తగ్గుతాయి. ఇది భారతదేశంలో గా÷–జడెట్ల తయారీ ఖర్చులను తగ్గిస్తుంది. తుది వినియోగదారునికి ప్రయోజనం చేకూరుస్తుంది. ముఖ్యంగా మొబైల్ ఫోన్లు చౌకగా లభించవచ్చు.ఇనుము, ఉక్కు, రసాయన ఉత్పత్తులపై

సున్నా సుంకాల ప్రతిపాదన ఉంది. దీని వలన నిర్మాణ, పారిశ్రామిక రంగాలలో ముడి పదార్థాల ధరలు తగ్గుతాయి. అలాగే చాక్లెట్లు, సౌందర్య సాధనాలు, పలు గృహోపకరణాలు కూడా గతంలో కంటే చౌకగా లభిస్తాయి. ఇక, భారత్‌లో తయారయ్యే వస్త్రాలు, పాదరక్షలు, ఆటో భాగాలు, రత్నాలు, ఆభరణాలు, ఫర్నిచర్, క్రీడా వస్తువులు, రసాయనాలు, యంత్ర పరికరాలపై ఈయూ పన్నుల నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ మేరకు భారతీయ వస్త్ర, ఫుట్‌వేర్, ఆటో మొబైల్స్, ఇంజినీరింగ్ ఉత్పత్తుల సంస్థలు భారీగా లాభపడనున్నాయి.

# దోచుకుంటున్న కార్పోరేట్ స్కూళ్లు



నల్లగొండ: కార్పొరేట్ స్కూళ్లలో అధిక ఫీజులతో ప్రజలను దోచుకుంటున్నారని.. తాను విద్యాశాఖ మంత్రి అయితే అలాంటి స్కూళ్లను మూసివేయిస్తానని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. విద్య వ్యాపారం కావద్దని తేల్చిచెప్పారు. మంగళవారం నల్లగొండ టౌన్‌లోని బొట్టుగూడలో కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. అనంతరం కోమటిరెడ్డి మాట్లాడుతూ.. 'నల్లగొండ ప్రజల రుణం తీర్చుకోవడానికే నల్లగొండ మున్సిపాలిటీని కార్పొరేషన్ చేశా. కేంద్రం నుండి నిధులు తెచ్చి నల్లగొండ రూపు రేఖలు మారుస్తానని అన్నారు. నేను ప్రధాని నరేంద్ర మోదీని కలిస్తే వెయ్యి, 2 వేల కోట్ల రూపాయల నిధులైనా ఇస్తారు. విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. నాకు ఉత్సాహం ఉంటే ఎన్నికల్లో మళ్లీ పోటీ చేస్తా. లేకుంటే ప్రతీక్ స్కూల్‌లో విద్యార్థులను చదివిస్తూ జీవితం గడుపుతానన్నారు. ఈ స్కూల్ విద్యార్థులను ఆణిముత్యాల్లా తీర్చిదిద్ది ఐఏఎస్, ఐపీఎస్‌లుగా తయారు చేయాలి. నిజాయితీగా బతికా.. పేద వారికి సహాయం చేశా. చదువంటే ర్యాంకులు మాత్రమే కాదని ఓ ఆలోచన చేశాం. విద్యకు ప్రాధాన్యత ఇచ్చి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మిస్తున్నాం. బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలలో పూర్తిగా డిజిటల్ విద్యను అందిస్తాం' అని అన్నారు. సరైన విద్యతోనే పేదరిక నిర్మూలన సాధ్యమని వెంకట్‌రెడ్డి అన్నారు. విద్యకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బొట్టుగూడలో అత్యాధునిక వసతులతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తగా నిర్మించిన ప్రభుత్వ పాఠశాలను ఆయన ప్రారంభించారు. రూ. 8కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ పాఠశాలలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడినా తొలి పదేళ్లలో మన సమస్యలు తీరలేదని మంత్రి అన్నారు. ప్రతి నియోజకవర్గంలో దాదాపు రూ. 200కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని.. కులమతాలకు అతీతంగా విద్యార్థులు చదువుకోవాలన్నది తమ ప్రభుత్వ ఆశయమని చెప్పారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు తమ పిల్లలను సర్కారు పాఠశాలల్లో చదివించి మార్పు తీసుకురావాలని ఈ సందర్భంగా కోమటిరెడ్డి సూచించారు. తాను విద్యాశాఖ మంత్రిని అయితే కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు బంద్ చేయడం ఖాయమన్నారు. విద్య వ్యాపారం కాదన్న ఆయన... కార్పొరేట్ విద్యా సంస్థలు పేదలను దోచుకుంటున్నాయని ఆరోపించారు. అత్యాధునిక డిజిటల్ క్లాస్ రూమ్ లు, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్టేడియం లతో 8 కోట్ల నిర్మాణ వ్యయంతో 3 అంతస్తుల్లో ఈ స్కూల్ ను నిర్మించారు. ప్రతీక్ ఫౌండేషన్ నిర్మించిన ప్రభుత్వ స్కూల్ ను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చెప్పారు. ఆరోగ్యం సహకరిస్తే వచ్చే ఎన్నికల్లో నల్లగొండ నుండే పోటీచేస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున నాణ్యమైన విద్య అందించాలని నిర్ణయం తీసుకుందన్నారు. అభివృద్ధి కోసం తాను ఏది అడిగినా సీఎం కాదనరని చెప్పారు.

నల్లగొండ మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసేందుకే కార్పొరేషన్ గా మార్చామని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చి నల్లగొండ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తానని చెప్పారు. నల్లగొండ పట్టణంలో మరో ఆరు నెలల్లో 24 గంటలు తాగు నీరు అందిస్తానని చెప్పారు. కొడంగల్ కు ఎన్ని నిధులు ఇస్తే తన నియోజకవర్గానికి అన్ని నిధులు ఇవ్వాలని సీఎం ను కోరినట్లు మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.

# రిజిస్ట్రేషన్ కార్యాలయం తరలింపు కుదరదు

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాన్ని మరో చోటికి తరలిస్తే ఊరుకోనని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి హెచ్చరించారు. సంగారెడ్డి జిల్లా, పట్టణ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను మరో చోటికి తరలిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం పేరుతో పటాన్‌చెరులోని కర్ధనూర్‌కు తరలించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.. దీన్ని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. మంత్రులు దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో తాను మాట్లాడేవరకు తరలింపు ఆలోచన చేయొద్దన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు ఇది తన సూచన.. హెచ్చరిక అని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు. సంగారెడ్డిలో ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల తరలింపు విషయంపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారానికి సంబంధించి ఆ శాఖ అధికారులపై ఆయన మండిపడ్డారు. అక్కడి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని 'ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం' పేరుతో పఠాన్‌చెరు నియోజకవర్గం కర్ధనూర్‌కు తరలించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తీవ్రంగా వ్యతిరేకించారు. అవసరమైతే అక్కడ ఉన్న పఠాన్‌చెరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని పఠాన్‌చెరుకు తీసుకెళ్లవచ్చని సూచించారు. జిల్లా మంత్రి దామోదర రాజనర్సింహ, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడే వరకు ఎలాంటి తరలింపు ఆలోచన చేయవద్దన్నారు. ఇది కేవలం సూచన కాదు.. హెచ్చరికగా పరిగణించాలి' అని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# బడ్జెట్ పద్దులకు తుది మెరుగులు



న్యూఢిల్లీ: ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టబోయే కేంద్ర బడ్జెట్‌కు సంబంధించిన పనులు తుది దశకు చేరుకున్నాయి. ఇందులో భాగంగా ఏటా నిర్వహించే హల్వా వేడుకను ఆర్థిక శాఖ కార్యాలయం నార్త్ బ్లాక్‌లో మంగళవారం సాయంత్రం నిర్వహించారు. ఈ వేడుకలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రి పంకజ్ చౌధరీ పాల్గొన్నారు. అలాగే ఆర్థిక శాఖ పరిధిలోని అన్ని విభాగాల కార్యదర్శులు, బ్జడెట్ రూపకల్పనలో భాగమైన అధికారులు కూడా హాజరయ్యారు. అనంతరం ఆమె బ్జడెట్ ప్రెస్‌ను పరిశీలించారు. ప్రింటింగ్, ఇతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రవేశపెట్టడం ఇది వరుసగా తొమ్మిదోసారి. ఒక వైపు అంతర్జాతీయ భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, మరోవైపు మన దేశం 7.4శాతం వృద్ధి సాధిస్తున్న తరుణంలో ఈ బడ్జెట్ వెలువడనుంది. హల్వా వేడుకతో బ్జడెట్ లాక్–ఇన్ పీరియడ్ ప్రారంభం అవుతుంది. అంటే బ్జడెట్ తయారీలో ప్రత్యక్షంగా పాల్గొనే అధికారులు, సిబ్బంది పార్లమెంట్‌లో వార్షిక పద్దును ప్రవేశపెట్టేవరకు ఆ నార్త్ బ్లాక్‌లోనే ఉంటారు. వారు బయటకు వెళ్లడానికి వీలుండదు. వారు ఎల్లప్పుడూ సీసీటీవీ కెమెరాలు, భద్రతా సిబ్బంది నిఘాలో ఉంటారు. కనీసం వారు ఫోన్ చేయడానికి కూడా వీలుండదు. ఒకసారి పార్లమెంట్‌లో నిర్మలా సీతారామన్ బ్జడెట్ ప్రసంగం పూర్తయిన తర్వాతే వీరు బయటకు వస్తారు. అంటే ఐదురోజులపాటు వీరికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు ఉండవన్నమాట. 1950లో బడ్జెట్ ముద్రణ పక్రియ కొనసాగుతున్న సమయంలో లీక్ అవ్వడంతో ఈ

లాక్–ఇన్ నిర్ణయం తీసుకున్నారు.

# యాసిడ్ దాడుల కేసులో కీలక మలుపు




న్యూఢిల్లీ: యాసిడ్ దాడుల కేసుల్లో బాధితులకు అండగా సుప్రీం కోర్టు నిలిచింది. వారికి అందచేస్తున్న పరిహారం సరిపోదని అభిప్రాయపడింది. నిందితుల ఆస్తులను వేలం వేసి బాధితులకు పరిహారంగా ఎందుకు ఇవ్వకూడదని సుప్రీం కోర్టు ప్రశ్నించింది. జీవితాంతం చికిత్స, పునరావాసం కోసం ప్రస్తుతం బాధితులకు అందజేస్తున్న పరిహారం కనీసం రూ.3 లక్షలు సరిపోదని పేర్కొంది. ఈ విషయంలో మెరుగైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. ఈ దారుణమైన నేరాలను నివారించేందుకు అసాధారణమైన శిక్షలు అవసరమని, ఈ దిశగా చట్టంలో మార్పులు చేయాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ సూచన చేశారు. యాసిడ్ దాడి బాధితురాలు షాహీన్ మాలిక్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం విచారించింది. బలవంతంగా యాసిడ్ తాగించిన ఘటనల్లో బాధితులకు తగిన పరిహారం, వైద్య సంరక్షణ సహా ఇతర ఉపశమనాలు లభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. తనపై జరిగిన యాసిడ్ దాడి కేసులో ఇప్పటికే 16 ఏళ్లు పోరాడానని, కానీ.. ట్రయల్ కోర్టులో నిందితులందరూ నిర్దోషులుగా విడుదలయ్యారని ఆమె ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో పోరాడుతూ తన జీవితంలో విలువైన కాలాన్ని కోల్పోయానని చెప్పారు. అయితే.. బాధితురాలి తరఫున హైకోర్టులో మంచి న్యాయవాది ఈ కేసును వాదించేలా సర్వోన్నత న్యాయస్థానం చర్యలు తీసుకుంటుందని సీజేఐ హామీ ఇచ్చారు. ఏడాది వారీగా యాసిడ్ దాడుల కేసులు, కోర్టుల్లో వాటి ప్రస్తుత స్థితి, బాధితుల కోసం చేపట్టిన పునరావాస కార్యక్రమాల వంటి వివరాలను అందజేయాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం కోర్టు ఆదేశించింది. బాధితులతో బలవంతంగా యాసిడ్ తాగించిన కేసుల వివరాలను కూడా అందించాలని చెప్పింది. బాధితుల విద్యార్హత, ఉద్యోగం, వైవాహిక స్థితి, వైద్య చికిత్స, దానికి అయిన లేదా అయ్యే ఖర్చుల వివరాలను కూడా సమర్పించాలని తెలిపింది. నాలుగు వారాల్లోగా వివరాలను అందజేయాలని ఆదేశించింది.

# మంత్రి నారా లోకేష్ యువగలం పాదయాత్రకు నేటికీ మూడు సంవత్సరాలు

**డీసీసీబీ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి**

**బద్వేలు ఉదయం ప్రతినిధి**



రాష్ట్ర భవిష్యత్తు కోసం, ప్రజల కష్టాలను తెలుసుకోవడం కోసం రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మక "యువగళం" పాదయాత్ర ప్రారంభమై నేటికి మూడు ఏళ్లు పూర్తయింది. అని డీసీసీబీ చైర్మన్ మంచూరుసూర్యనారాయణ రెడ్డి తెలిపారు ఆయన బద్వేల్ లో మంగళవారం విలేకరులతో మాట్లాడారుకుప్పంలో మొదలైన ఆ అడుగు.. చీకటిని చీల్చుకుంటూ ప్రజా క్షేత్రంలోకి సాగి, నేడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి వెలుగురేఖగా మారింది. యువతలో ఉత్సాహాన్ని, ప్రజల్లో భరోసాను నింపిన ఈ యాత్ర తెలుగుదేశం పార్టీ విజయకేతనానికి పునాది వేసింది.లోకేష్ స్ఫూర్తితో, కూటమి నాయకత్వంలో మన బద్వేల్ నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దామని చైర్మన్ తెలిపారు

## వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు:

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహనాలనుమున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది. మంగళవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద గల వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు,10 స్వచ్ఛ ఆటోలు,10 వాటర్ ట్యాంకర్లను వినియోగం లోకి తీసుకొచ్చారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్ ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.

## బెలగల్ రైతు సేవ కేంద్రం లోపోలం పిలుస్తుంది కార్యక్రమం

**ఉదయం న్యూస్ సిబెళగల్ జనవరి 27**



సి.బెళగల్ మండలంలోని సి బెలగల్ -2 రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ మంగళవారం పొలం పిలుస్తుందనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రస్తుతం రబీ సీజన్లో సాగు చేస్తున్నటువంటి పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి కొర్ర పంటలను పరిశీలించడం జరిగినది. రైతు సోదరులు ఇప్పుడు సాగు చేస్తున్నటువంటి పంటలలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని అదేవిధంగా (ఏపీఏఫ్ఆర్ )రైతు విశిష్ట నమోదు సంఖ్యను ఇంకా ఎవరైనా నమోదు చేసుకుని వారు ఉన్నట్లయితే వారు ఖచ్చితంగా నమోదు చేసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో సాగు చేసినటువంటి కందులను ప్రభుత్వంకు మద్దతు ధర అమ్ముకోదలుచుకున్నవారు కచ్చితంగా రైతు సేవా కేంద్రంలోని ఇన్చార్జిలను సంప్రదించి కందుల కొనుగోలుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి ఈ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ఏఈఓ హిమబిందు ఆర్బికే ఇన్చార్జి ఆసిఫ్ రైతులు పాల్గొన్నారు.

## ఆయుష్ ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎమ్మెల్యే శ్యామ్ బాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్**





:మండల కేంద్రమైన తుగ్గలి నందు ఆయుర్వేద (ఆయుష్) ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం కోసం పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యామ్ బాబు మంగళవారం రోజున భూమి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక ఆయుష్ ఆస్పత్రి వైద్య అధికారి డాక్టర్ అమర్నాథ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కిరణ్,డాక్టర్ రోజా రమని,వైద్య సిబ్బంది ఎమ్మెల్యే శ్యామ్ బాబుకు పూలతో స్వాగతం పలికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా భూమి పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ బాబు మాట్లాడుతూ ఇక్కడ పనిచేస్తున్న ఆయుష్ వైద్య అధికారి డాక్టర్ అమర్నాథ్,అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారులు డాక్టర్ కిరణ్,డాక్టర్ రోజా రమణి లు విధులను నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని,అదేవిధంగా ఇక్కడ ప్రజలకు ఆయుర్వేద వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేకంగా రూ 20 లక్షలతో నూతన భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అతి త్వరలోనే ప్రజలకు మరిన్ని వైద్య సదుపాయాలు అందుతాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, సాంబశివారెడ్డి,సర్పంచ్ రవి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగ,కాంట్రాక్టర్ కొత్తూరు శివరాముడు చౌదరి,ఎంపీడీవో విశ్వమ్మోహన్,ఈఓఆర్డి శ్రీహరి, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ,వైద్య ఆరోగ్యశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చిరంజీవి లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి.మనోహర్ ప్రసాద్,హెల్త్ సూపర్వైజర్లు,స్టాఫ్ నర్స్ లు, ఏఎన్ఎం లు,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఒక తల్లి చెప్పే మాటే కుటుంబ ప్రాణాలకు కవచం జిల్లా ఎజూ సునిత రెడ్డి, ఐపీఎస్.,

**ఉదయం న్యూస్ వనపర్తి**



అలైవ్--అరైవ్' కార్యక్రమంలో భాగంగా 10వ రోజు అవగాహన కార్యక్రమం స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు రోడ్డు భద్రతపై అవగాహన 65 హెల్మెట్లు పంపిణీ చేసిన అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ పాత్రికేయులు, పోలీసులకు, మహిళలకు హెల్మెట్ల పంపిణీరోడ్డు ప్రమాదాల నివారణలో మహిళల భాగస్వామ్యం అత్యంత కీలకమని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., అన్నారు.పెద్దమందడి జనవరి -27 రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అలైవ్ -- అరైవ్" కార్యక్రమంలో భాగంగా 10వ రోజు మంగళవారం ఉదయం పెద్దమందడి మండల కేంద్రంలోని రైతువేదికలో, అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలు, పాత్రికేయులు, పోలీసులకు హెల్మెట్ ప్రాముఖ్యత మరియు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.అనంతరం అయ్యప్ప రెడ్డి మెమోరియల్ ఫౌండేషన్ వారి సహకారంతో 65 హెల్మెట్లను పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది, మహిళలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. కుటుంబంలో పిల్లలు, భర్తలు, అన్నదమ్ములు సురక్షితంగా ఇంటికి చేరాలంటే మహిళలు వారికి హెల్మెట్ వినియోగంపై నిరంతరం గుర్తుచేయాలన్నారు.హెల్మెట్ ధరించడం చట్టబద్ధమైన నిబంధన మాత్రమే కాకుండా, కుటుంబ ఆనందాన్ని కాపాడే భద్రతా కవచమని మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామస్థాయిలో రోడ్డు భద్రత సందేశాన్ని విస్తరించాలని, తమ కుటుంబాలతో పాటు సమాజాన్ని కూడా ప్రమాదాల నుంచి రక్షించాలన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



శ్రీకృష్ణదేవరాయ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారంనికి ఆళ్ళగడ్డ ?కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకరించాలి : తాలూకా బలిజలు అల్టిమేట్నంద్యాల జిల్లా....ఆళ్ళగడ్డ గ్రావీ కాలేజీ సమీపంలో శ్రీ కృష్ణ దేవరాయ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా 556 వ జయంతి వేడుకలు బలిజ సంఘీయులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీకృష్ణదేవరాయల జయంతి జనవరి 27 తారీఖున జయంతి జరుపుకోవాలని రాయలసీమ బలిజలకు పిలుపునిచ్చారు. అనంతరం ర్యాలీగా వెళ్లి తహసీల్దార్, మీూా భూమా అఖిల ప్రియకు వినతి పత్రం అందించారు. ఆళ్ళగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ప్రభుత్వం దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి అధికారికంగా శ్రీకృష్ణదేవరాయ జయంతి వేడుకలు జరిగేలా, విగ్రహ ఏర్పాటు, కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరారు.బలిజ సంఘీయులు మీడియాతో మాట్లాడుతూ ఆళ్ళగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీవో వచ్చి 6 నెలలు గడుస్తున్నా ఇంతవరకు ప్రమాణ స్వీకారం ఊసే లేదని, మార్కెట్ యార్డ్ చైర్మన్ను ప్రమాణ స్వీకారం చేయించాలని, మహిళ ఎమ్మెల్యేగా తోటి మహిళను గౌరవించాలని బలిజ సంఘం నాయకుల అల్టిమేటం జారి చేశారు. లేని పక్షంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బలిజ బలిజ సంఘీయులసత్తా చూపిస్తామన్నారు.
మార్కెట్ చైర్మన్ మైలేరు సురేఖ మాట్లాడుతూ భూమా అఖిలప్రియ గారికి గెలుపులో అన్ని వర్గాల తో పాటు బలిజలు పెద్దన్న పాత్ర వహించారని, భూమా అఖిలప్రియ గారి విజయంలో జనసేన పార్టీ తరఫున జనసైనికులు నిస్వార్థంగా పనిచేశారని, అన్ని వర్గాలతో పాటు అత్యధిక శాతం బలిజలు రాష్ట వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం గెలుపులో ముఖ్యపాత్ర పోషించారని, అలాంటి వారికి కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నిర్ణయించి ఇచ్చినటువంటి మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారాన్ని ఆపడం భూమా అఖిలప్రియ గారికి ఎంతవరకు సమంజసం అని తెలియజేశారు. భూమా అఖిలప్రియ గారు సాటి మహిళా ఎమ్మెల్యేను నేను ఒక మహిళగా ఆమెని అడుగుతున్నాను ఇప్పటికైనా నా ప్రమాణ స్వీకారానికి సహకరించమని కోరారు.ఈ కార్యక్రమంలో తాలూకా బలిజ సంఘం అధ్యక్షులు నల్లగట్ల బాలుడు, గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎం వి ప్రసాద్, అహోబిలం కాపు, బలిజ అన్నసతం అధ్యక్షులు శెట్టి విజయకుమార్, అర్జీ గారి నరసింహుడు, గుత్తి నరసింహులు, మైలేరి మల్లయ్య, నడిపి వెంకటసుబ్బయ్య, జింక వెంకట స్వామి, కొల్లం పుల్లయ్య, బొప్పాయి శీను, రామిశెట్టి శ్రీనివాసులు, జిల్లా సుబ్బరాయుడు, సిద్ధి నారాయణ, మద్దిలేటి, ఆంజనేయులు, రాందాసు, కొండపేట వీరయ్య, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, పత్తి బ్రహ్మయ్య, గాంతి శీను, నీలి రామారావు, బావికాడి గుర్రప్ప, దూలం చైతన్య, చిన్న పెద్దయ్య, గోపు సుబ్బారావు, నరసింహుడు, పుల్లయ్య, దొడ్డి సురేష్, వెంకటరాముడు, మంగమ్మగారి ప్రసాద్, లక్ష్మీ నరసయ్య, అర్జి గారి సీను, మైలారు శ్రీనివాసులు, దేవా ఆంజనేయులు, అంజి, శ్రీపాంపల్లి కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో మన ఊరికి -- మన ఎమ్మెల్యే కార్యక్రమం

**గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే.**

**సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు మండల కేంద్రమైన తుగ్గలిలో మన ఊరికి మన ఎమ్మెల్యే కార్యక్రమానికి మంగళవారం రోజున శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వము నుండి అందుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డబల్ ఇంజన్ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలతో దూసుకుపోతుందన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో పేదరికానికి కూడా ముగింపు ఇచ్చేలా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో మద్దతు ధరలు, పంటల బీమా,ఉచిత ఇసుక,పెంచిన పెన్షన్లు, ఆరోగ్య శ్రీ,పిహెచ్సి లలో మెరుగైన సేవలు,విద్యార్థులకు తల్లికి వందనం , స్కూళ్ల ఆధునికీకరణ,మహిళలకు డ్వాక్రా బలోపేతం,ఉచిత రేషన్, మహిళా భద్రత,యువతకు స్కిల్ డెవలప్?మెంట్,ఉద్యోగ అవకాశాలు, తాగునీటి పథకాలు,గ్రామీణ రహదారుల అభివృద్ధి,స్మార్ట్ గ్రామాల దిశగా కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు.రానున్న ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం లోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే ఈ శ్యాం కుమార్ అన్నారు.తుగ్గలి మండలంలోని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ అన్నారు. ఈ వేసవి కాలంలో తుగ్గలి మండలం లోని అన్ని గ్రామాలలో తాగునీటి
సమస్య రాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకుని నియోజకవర్గంలో తాగునీటి సరఫరా, రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ, మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి,సర్పంచ్ రవి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రంగా, మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్,కృష్ణయ్య, బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి గారు



**కర్నూలు, జనవరి 27:-ఉదయం న్యూస్**

రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా, వేగవంతంగా సేవలు అందించాలని, అదే విధంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియలో నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు..మంగళవారం స్థానిక అబ్బాస్ నగర్ లోని కర్నూలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా సెల్ డీడ్?ల స్వీకరణ, డాక్యుమెంట్ల నమోదు విధానం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ, ఫైళ్ల భద్రత, కంప్యూటరైజ్డ్ ఎంట్రీలు, ప్రజలకు అందుతున్న సేవల తీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు.. డబుల్ రిజిస్ట్రేషన్ లాంటివి జరగకుండా రిజిస్ట్రేషన్ చేసే సమయంలో ఈసీ వెరిఫికేషన్ తో పాటు ప్రతి డాక్యుమెంట్?ను ఒకటి, రెండు సార్లు జాగ్రత్తగా పరిశీలించి, ఎటువంటి పొరపాట్లు జరగకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు. డాక్యుమెంట్లలో వివరాలు సరిగా నమోదు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రిజిస్ట్రేషన్ అధికారులను ఆదేశించారు... రిజిస్ట్రేషన్ కోసం వచ్చే ప్రజలకు అనవసర జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో సేవలు అందజేయాలన్నారు.స్లాట్ బుకింగ్ లో సర్వర్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. అనంతరం అక్కడే ఉన్న ప్రజలతో కలెక్టర్ మాట్లాడుతూ స్లాట్ బుకింగ్, రిజిస్ట్రేషన్ పనులు ఏ విధంగా చేస్తున్నారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా, స్లాట్ బుకింగ్ చేసుకున్న వెంటనే పిలిపిస్తున్నారా, లేదంటే ఎక్కువ సమయం వేచి ఉండే విధంగా చేస్తున్నారా అని కలెక్టర్ ప్రజలను ఆరా తీశారు.. స్లాట్ బుకింగ్ చేసిన వెంటనే నిర్దేశించిన సమయానికి పిలుస్తున్నారని, పూర్తి అవ్వగానే డాక్యుమెంట్ లు కూడా ఇస్తున్నారని కలెక్టర్ కి తెలిపారు.సమావేశంలో కర్నూలు ఇన్చార్జి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్, కర్నూలు ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ వర ప్రసాద్, రిజిస్ట్రేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఉదయం న్యూస్**



మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని మున్సిపల్ కమిషనర్?ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.
నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్?ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.
అలాగే ఎన్ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.
సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.

## జాతీయస్థాయి క్రీడాకారుడిని ప్రశంసించిన వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రుద్రగౌడ్



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర లింగాయితీ సంఘం మాజీ చైర్మన్ రుద్రగౌడ్ అన్నారు. ఎమ్మిగనూరు మండలంలోని గుడికల్ గ్రామం జిల్లా పరిషత్ హైస్కూల్ లో 10వ తరగతి చదువుతున్న గ్రామీణ విద్యార్థి సి.తాయన్న ఇటీవల పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన ఎస్జీఎఫ్ ఫుట్బాల్ ఛాంపియన్ షిప్ పోటీలో సత్తా చాటి జాతీయస్థాయి పోటీకి ఎంపికయ్యాడు.
ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో రాష్ట్ర లింగాయితీ సంఘం మాజీ చైర్మన్, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రుద్రగౌడ్, గుడికల్ సర్పంచ్ నరసమ్మ చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి క్రీడాకారుణ్ణి ప్రసంశించారు. అనంతరం వారు మాట్లాడుతూ..గ్రామీణ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆకాంక్షించారు. క్రీడాకారులను తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెడ్ మాస్టర్ బి.నరసప్ప, ఎస్.ఎం.సి సభ్యులు అయ్యన్న, ప్రతాప్, ఎంపిటిసి సభ్యులు నల్లన్న, ఫిజికల్ డైరెక్టర్ హనీఫ్, బజారప్ప, ఆనంద్, ఉపాధ్యాయులు రంగస్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# ఆంధ్రపాలకుల తొత్తు రేవంత్ రెడ్డి.

### తెలంగాణ ప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్న రేవంత్ రెడ్డి.

### స్వామి గౌడ్ మాజీ శాసన మండలి చైర్మన్.

ఉదయం న్యూస్ వనపర్తి.



సంక్షేమ పథకాలు అమలు కావాలంటే మున్సిపల్ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ విజయం సాధించాలి.గులాబీ కండువా మెడలో ఉన్న ప్రతి కార్యకర్త నాకు దైవంతో సమానం.టికెట్ రాని నాయకులు నిరాశ పడొద్దు...పార్టీ గుర్తిస్తుంది. స్వామి గౌడ్ మాజీ శాసనమండలి చైర్మన్. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పట్టణములో భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన అనంతరం పట్టణ అధ్యక్షులు పలుస.రమేష్ గౌడ్ అధ్యక్షతన జిల్లా పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఇట్టి సమావేశములో మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ స్వామిగౌడ్ మాజీ శాసన మండలి చైర్మన్ గారు హాజరై మాట్లాడినారు. స్వామి గౌడ్ గారు మాట్లాడుతూ ఆంధ్ర పాలకుల బానిస పాలనకు చరమగీతం పాడి తెలంగాణకు కె.సి.ఆర్ విముక్తి కలిగించారని కానీ నేడు రేవంత్ రెడ్డి మళ్ళీ ఆంధ్ర పాలకుల తొత్తుగా మారి తెలంగాణ ప్రయోజనాలకు భంగం కలిగిస్తున్నారు అని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో కె.సి.ఆర్ సంక్షేమ పథకాలు,మనం చేసిన అభివృద్ధి వివరించి ఓట్లు అభ్యర్థించాలని పిలుపునిచ్చారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి ఐకమత్యంగా పనిచేసి గెలిపించుకోవాలని టికెట్ రాని వారు నిరాశ చెందవద్దని పార్టీ భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పిస్తుందని బరోసా ఇచ్చారు. 420హామీలు,6గ్యారంటీలు అమలు చేయకపోవడం వల్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని మహిళలకు 2500,ఆసరా పింఛన్లు 4000,కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా వంటి పథకాలు ఎగ్గొట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికలలో ప్రజలు బుద్ధి చెబుతారని ధీమా వ్యక్తం చేశారు. సమర్థత,సర్వేలతో అభ్యర్థుల నిర్ణయం. పార్టీ పట్ల విశ్వాసం,విధేయత,కార్యకర్తల ఏకాభిప్రాయంతోనే అభ్యర్థుల ఎంపిక.మున్సిపల్ ఎన్నికల విజయం కె.సి.ఆర్ గారికి కానుక కావాలి. సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీ నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించిందని ప్రజలు మళ్ళీ సి.ఎం.కావాలని కోరుకుంటున్నారని అన్నారు. పట్టణములో అభ్యర్థుల గురించి పార్టీ అంతర్గత సర్వేలు నిర్వహిస్తుందని పార్టీ పట్ల విశ్వాసం విధేయత కార్యకర్తల ఏకాభిప్రాయం కలిగిన వాళ్లను అభ్యర్థులుగా నిలబెడతామని అందరం సమిష్టిగా పనిచేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. టిక్కెట్లు రాని వాళ్ళు సమర్థులు కారని పార్టీ అభిప్రాయం కాదని వారికి కూడా పార్టీ తగిన రీతిలో గౌరవం,ప్రాధాన్యత కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.

మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి కె.సి.ఆర్ గారికి మన తరపున బహుమతి ఇద్దామని నా కోసం మీరు కష్టపడ్డారు అని మీ కోసం నేను కష్టపడి మిమ్మల్ని ఉన్నత స్థాయిలో నిలుపుతానని అన్నారు.

పెద్ద సంఖ్యలో ర్యాలీ,సమావేశములో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,కె.మాణిక్యం,మాజీ కౌన్సిలర్స్,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ

బద్వేలు ఉదయం ప్రతినిధి



కోడూర్ మండలం పాయలకుంట్ల గ్రామ రైతుసేవ కేంద్రం లో రైతులకు యూరియా పంపిణి కార్యక్రమం లో పాల్గొని , ఎన్ డి ఏ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలను రైతులు అందరు వినియోగించుకోవాలని , వ్యవసాయ సిబ్బంది రైతులకు అవగాహన పొందే విధంగా సహకరించాలని కోరారు . ఇందులో అగ్రికల్చర్ అసిస్టెంట్ తాసిన్ రైతులు , బీజేపీ నాయకులు రవిచంద్ర , నాగేంద్ర , రామసుబ్బారెడ్డి , ఏఎంసి డైరెక్టర్ ప్రతాప్ , సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## మేడారం జాతరకు సర్వం సిద్ధం: నేటి నుంచే ప్రారంభం

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



మేడారం జాతరకు సర్వం సిద్ధం నేటి నుంచే ప్రారంభం ఆసియాలోనే అతి పెద్దదైన మేడారం గిరిజన మహాజాతర నేటి నుంచి ప్రారంభం కానుంది. సమ్మక్క-సారలమ్మ వేడుకల కోసం ప్రభుత్వం రూ.251 కోట్లతో ఆలయ పునరుద్ధరణ చేపట్టింది. సుమారు 3 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. రాష్ట్రం నలుమూలల నుంచి 4వేల ప్రత్యేక బస్సులు నడుపుతోంది ు+ూ=ుజ. 15 వేల మంది సిబ్బందితో పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

## పాఠశాల భవనం నిర్మించాలని ఆందోళన విద్యార్థుల తలితండ్రులు

(అరకులోయ ఉదయం న్యూస్)



విద్యార్థులకు నాణ్యమైన విద్యానందిం చేందుకు ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నా ఆ లక్ష్యం మాత్రం నెరవేరడం లేదు గిరిజన ప్రాంతం మారుమూల గ్రామాల్లోని పాఠశాల భవనాలు లేక చెట్ల కింద,పూరి పాక లో చదువు లు కొనసాగించాల్సిన దుస్థితి .దీనికి నిదర్శనం అరకులోయ మండలంలోని భల్లుగుడ పంచాయతీ పూజరిగుడ లో ఎంపిపి పాఠశాల దుస్థితి.అరకులోయ మండల కేంద్రానికి కూత వేటు దూరంలోనే ఈ గ్రామం ఉంది.పాఠశాల భవనం లేక చిన్నారులు అష్టకష్టాలు పడుతున్నారు.చెట్ల కింద విద్య బోధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.గతం లో పాఠశాల భవనం మంజూరైన ఇప్పటికీ భవన నిర్మాణం పనులు చేపట్టడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సుమారు 50 మంది విద్యార్థులతో ఉపాధ్యాయులు చెట్ల కింద చదువులు, విద్య బుద్దులు నేర్పిస్తున్నారు.చినుకు పడితే పిల్లలంతాబడి,నుంచి పరుగులు పెట్టవలసిన దుస్థితి తరగతులు నిర్వహించడం కష్టంగా ఉంటుందని ఉపాధ్యాయులు చెబుతున్నారు.చాలా గ్రామాల్లో పాఠశాల భవనం లేకపోయినా పూరి పాక అయిన ఉంటుంది.అయితే ఈ గ్రామంలో అది కూడా లేదని గ్రామస్తులు విచారం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు ఇంత ఇబ్బంది పడుతున్న ప్రజా ప్రతినిధులు , సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం కొస మెరుపు,పాఠశాల భవనం లేకపోవడంతో ఈ పాఠశాలకు వచ్చేందుకు విద్యార్థులు జంకుతున్నారని దీంతో చిన్నారులు చదువుకు దూరమయ్యే అవకాశం ఉందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పిల్లల భవిష్యత్తు దృష్టి లో ఉంచుకొని జిల్లా కలెక్టర్, ఐటిడిఏ పిఓ, స్పందించి పూజారిగుడ గ్రామంలో కొత్త పాఠశాల భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గ్రామస్తులు ఎస్. బి మోహన్ వార్డు మెంబర్ శెట్టి సుమన్ శెట్టి రాజు కిల్లో కృష్ణ శోభయి ప్రసాదరావు కొర్ర రఘు వంతల సూర్యారావు స్వాబి రాజు పాంగి రాజకుమార్ సాధం బారికి సురేష్ కుమార్ శెట్టి జగన్ ఎస్ సింహచలం తాత బాబు కొర్ర రాంబాబు కొర్ర గాసి కోరుతున్నారు.

## రౌడీషీట్ తెరిస్తే ఆరు నెలలకోసారి సమీక్ష తప్పనిసరి: హైకోర్టు

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




రౌడీషీట్ తెరిస్తే ఆరు నెలలకోసారి సమీక్ష తప్పనిసరి,హైకోర్టు

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న వ్యక్తులపై రౌడీషీట్ తెరిస్తే, ప్రతి ఆరు నెలలకు ఒకసారి సమీక్షించి తగిన నిర్ణయం తీసుకోవాలని హైకోర్టు స్పష్టం చేసింది. నిరంతరాయంగా రౌడీషీట్ కొనసాగించడం చెల్లదని జస్టిస్ ఎన్. తుకారాంజీ తీర్పు వెలువరించారు. 2008లో నమోదు చేసిన రౌడీషీట్?ను రద్దు చేయాలని కోరుతూ హైదరాబాద్?కు చెందిన మహమ్మద్ ఖలీద్ దాఖలు చేసిన పిటిషన్?పై విచారణ సందర్భంగా ఈ తీర్పు వెలువడింది. పిటిషనర్?పై కేసులు లేకపోయినా రౌడీషీట్ కొనసాగించడం అన్యాయమని న్యాయవాది వాదించగా, ఏడు కేసుల్లో నిందితుడిగా ఉన్నారని ప్రభుత్వ న్యాయవాది తెలిపారు. అయితే, రౌడీషీట్ కొనసాగింపు చెల్లదని హైకోర్టు తేల్చి, పోలీసులు రికార్డుల్లో నమోదు చేయాలని, కొనసాగించాలో లేదో నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది.

## వేధింపులపై సైబరాబాద్ పోలీస్ కఠిన చర్యలు: సీపీ సజ్జనార్ భరోసా

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



వేధింపులపై సైబరాబాద్ పోలీస్ కఠిన చర్యలు సీపీ సజ్జనార్ భరోసాఎవరైనా వేధింపులకు గురైతే మౌనంగా భరించవద్దని, పోలీసుల అండ ఎప్పుడు ఉంటుందని హైదరాబాద్ సీపీ సజ్జనార్ భరోసా ఇచ్చారు. ముఖ్యంగా ఆడపిల్లలను వేధించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధితులు భయపడకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. 9490616555 నంబరుకు వాట్సప్ ద్వారా లేదా 100కు డయల్ చేస్తే తక్షణ స్పందన ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ:

ఉదయం న్యూస్ వనపర్తి



సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా ఎస్పీ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు పనిచేయాలి: జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు? సిబ్బందికి 77వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఉదయం 8:00 గంటలకు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్., సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఎగరవేసి పోలీసు అధికారులు,.సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు.పోలీసు అధికారులకు సిబ్బందకి, ప్రజలందరికీ 77వ గణతంత్ర దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీసుఉద్యోగం రావడం అదృష్టంగా భావించి సక్రమంగా విధులు నిర్వహించి, ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ప్రజల్లో పోలీసు అధికారులు సిబ్బంది మమేకమై విధులు నిర్వహించినప్పుడే, ప్రజలకు ఎప్పుడూ గుర్తుండిపోతుందని తెలిపారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశా నిర్దేశం చేశారు, రాజ్యాంగం ప్రకారం ప్రతి ఒక్కరు విధులు నిర్వహిస్తున్నారు. ఎందరో త్యాగధనుల ఫలితం గణతంత్ర దినోత్సవం వారిని ఎప్పుడూ మనం స్మరిస్తూ ఉండాలి, వారి త్యాగఫలం ద్వారా మనం ఈరోజు ఎంత స్వేచ్ఛగా స్వతంత్రంగా జీవిస్తున్నామని తెలిపినారు.

ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం ప్రజలకు నీతి నిజాయితీతో పారదర్శకతతో ధనిక పేద తేడా లేకుండా ప్రజలందరినీ సమానంగా చూసి పనిచేసి ప్రజల్లో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించినప్పుడే ఈ మానవ జన్మకు సార్థకత ఉంటుందని తెలిపినారు.

పోలీసులు నిరంతరం శాంతిభద్రతలు కాపాడటంలో ఎంతో శ్రమించి ప్రజల ధన, మాన ప్రాణాలను కాపాడటంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ఎందరో వీర జవాన్లు ఉగ్రవాదులు, తీవ్రవాదులు మరియు ఇతర సంఘ విద్రోహ శక్తులతో పోరాడి వారి ప్రాణాలను త్యాగం చేసినారు.

తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యున్నత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థగా పేరు పొందినదని అన్నారు.

జిల్లాపోలీసు ఆధ్వర్యంలో వనపర్తి జిల్లాలో ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనడం జరుగుతుంది. ప్రతి గ్రామానికి గ్రామ పోలీసు అధికారిని నియమించి పరిష్కరించదగిన చిన్న చిన్న సమస్యలను గుర్తించి గ్రామములోనే ప్రజల సహకారంతో పరిష్కరిస్తున్నామని తెలిపారు.గంజాయి ఇతర డ్రగ్స్ మత్తు పదార్థాల రహిత జిల్లాగా చేయడానికి ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందఅసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శాంతి భద్రతలకు పెద్దపీట వేయడం జరుగుతుందని ఎస్పీ గారు అన్నారు.ఈ జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డిఎస్పీ, బాలాజీ, జిల్లా పోలీసుకార్యాలయం ఏఓ, సునందన, వనపర్తి సిఐ, రత్నం,కొత్తకోట సిఐ, రాంబాబు, రిజర్వే ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, పోలీస్ అధికారులు సిబ్బంది, పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు సాయుధ పోలీసు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలోని సెట్విన్ శిక్షణ కేంద్రంలో ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం

### లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



ఈ కేంద్రంలో ప్రధాన మంత్రి విశ్వ కర్మ పథకం లబ్ధిదారులకు ఎంచుకున్న రంగంలో 6 రోజుల పాటు రోజు వారి వేతనంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అనంతరం సర్టిఫికెట్ అందించడం జరుగుతుందని దానితో పాటు వివిధ బ్యాంక్ ల నుండి రుణాలు కూడా అందించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో సెట్విన్ ట్రైనింగ్ అధికారి అమీనా భాను, జిల్లా సెట్విన్ మేనేజర్ శ్రీనివాస్, ఎల్డిఎం హరిబాబు, ఏంఎస్ఏంఈ అసిస్టెంట్ డైరెక్టర్ దుల్షాన్ సింగ్ బీస్ట్, డిపిఎంయు శిరీష, స్టేట్ లెవల్ పిఎంయు సభ్యులు నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందరికీ ఉద్యోగాలు కల్పించలేదు కాబట్టి స్వయం ఉపాధి కల్పించడానికి ఉన్నతమైన విలువలు పెంపొందించడానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

పురుషులు, మహిళలకు ఎన్నో రకాల ఇష్టాలు ఉంటాయి వారికి అనుగుణమైన కంప్యూటర్, ఉమెన్ ఒరియాంటెడ్ కోర్సులు, విద్యాకు సంభందించిన కోర్సులు, హోటల్ మేనేజ్మెంట్, టెక్నికల్, భవన నిర్మాణ సంభందించిన అనేక రకాల కోర్సులుసెట్విన్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఉపాధి కల్పించడంలో మహిళలకు ఎందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ప్రతి ఒక్కరు ఇష్టమైన రంగంలో నిష్ణాతులు కావడానికి సెట్విన్ సెంటర్ ద్వారా ఆయా కోర్సులలో ప్రభుత్వం శిక్షణ అందించడం జరుగుతుంది.చదువు వచ్చిన వారికి డిప్లమా కోర్సులు నిరక్షరాస్యులకు ఉపాధి అందించడానికి పలు కోర్సులు ఉన్నాయి.ఈ సెట్విన్ సెంటర్ పని తీరు గూర్చి ఎంత మందికి రుణాలు అందించారని తరుచు సెంటర్ ను పర్యవేక్షణ చేస్తానని తెలిపారు.అంగన్వాడి మరియు ప్రాథమిక పాఠశాలలో పిల్లల మేధస్సును పెంచడానికి వారికి ఏకాగ్రతను కల్పించడానికి సంబంధించిన కోర్సులలో ఈ సెంటర్ పలువురు ఉపాధ్యాయులకు ఈ శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

హోటల్ మేనేజ్మెంట్ కోర్సులలో ప్రస్తుతం ప్రాధాన్యం ఉన్న రంగం కావున ఎక్కువ మంది ఉపాధి అందించడం జరుగుతుంది కావున ఈ సెంటర్ లో హోటల్ మేనేజ్మెంట్ కోర్సు చేరాలని యువతకు సూచించారు.

భవన నిర్మాణ రంగంలో పని చేసే సిబ్బంది చాలా తగ్గారు కావున ఈ రంగంలో ఎక్కువ మంది ఎంపిక చేసుకోవాలని తెలిపారు. టెక్నికల్ కోర్సుకు అందుబాటులో ఉన్నాయి.నైపుణ్యం తో కూడిన శిక్షణ అందించడం కోసం సెట్విన్ సిద్ధంగా ఉందని తెలిపారు.

కొత్త కొత్త ఆలోచనలు, ఉత్సాహం ఉన్న ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందించే అనేక కార్యక్రమాల ఉపయోగించుకోవాలని తెలిపారు.ప్రతి ఒక్కరు ఏ పని నేర్చుకున్న క్లుప్తంగా నేర్చుకోవాలని పనిని ఒక దైవంగా భావించాలని అప్పుడు రంగులో రానిస్తారని ఆ రంగంలో మంచి నిష్ణాతులు కావడంతో పాటు ఉపాధి పొందాలని తెలిపారు.అనంతరం పలువురు లబ్ధిదారులకు పలు యూనిట్, మరియు సర్టిఫికెట్స్ అందజేశారు.

## ప్రజాదర్బార్ నందు ప్రజల నుండి అర్జీలను స్వీకరించిన ఎమ్మెల్యే

తుగ్గలి:ఉదయం న్యూస్:



మండల కేంద్రమైన తుగ్గలిలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బహిరంగ నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమం ముందు పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు మంగళవారం రోజున ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,గిరిగెట్ల మరియు అమీనాబాద్ గ్రామ ప్రజలు తిమ్మయ్య చౌదరి,సత్య ప్రకాష్,మదీష్,బల రాముడు,రామకృష్ణ లు గిరిగేట్ల గ్రామం నందు అధిక వర్షాల వలన లింగాల వంక పై కూలిన బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని,బ్రిడ్జి కూలిపోవడం వలన ప్యాపిలి,డోన్ కు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఎమ్మెల్యేకు అర్జీను అందజేశారు. అదేవిధంగా పత్తికొండ నుండి జొన్నగిరి వరకు ప్రధాన రహదారికు మరమ్మత్తులు చేయాలని ఆయన ఎమ్మెల్యేకు అర్జీ అందజేశారు. అదేవిధంగా కడమకుంట్ల గ్రామపంచాయతీ నుండి రోల్లపాడు గ్రామానికి బిటి రోడ్డు వేయాలని, రోలపాడు గ్రామంలో త్రాగునీటి సమస్యకు సంబంధించిన వాటర్ స్కీంకు ట్రాన్స్ఫారం,విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని, అ దే వి ధ ం [illegible] కడమకుంట్ల,రోల్లపాడు మరియు లంకాయపల్లి గ్రామాలలో స్మశాన వాటికలకు స్థలాలు కేటాయించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు రోల్లపాడు వెంకటేష్ ఎమ్మెల్యేకు అర్జీ అందజేశారు. అదేవిధంగా లింగనేని దొడ్డి గ్రామం నుండి రామదుర్గం వరకు బీటి రోడ్డు వేయాలని,లింగనేని దొడ్డి గ్రామం నుండి బోయబొంతి రాళ్లకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని నరసింహులు ఎమ్మెల్యేకు అర్జీలు అందజేశారు. అదేవిధంగా బొందిమడుగుల గ్రామం నందు జిల్లా పరిషత్ పాఠశాలకు స్థలం కేటాయించాలని సర్పంచ్ గౌరవ సలహాదారులు చలింద ప్రతాప్ యాదవ్ ఎమ్మెల్యే కు అర్జీలు అందజేశారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు అన్నిటిని పరిష్కరించి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగ, సర్పంచ్ రవి,తహసిల్దార్ రవి,ఎంపీడీవో విశ్వమోహన్,మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,ఏపీఓ రామకృష్ణ,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు, ఎంఈవో రమా వెంకటేశ్వర్లు,తదితర మండల వివిధ శాఖల అధికారులు, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఐ పులి శేఖర్ గౌడ్,జొన్నగిరి ఎస్సై మల్లికార్జున లు తమ పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## పెసలదిన్నె మరియు గార్లదిన్నె లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ సెక్రెటరీ ని సస్పెండ్ చేయాలి ఆర్ యు ఎస్ ఎఫ్

**గ్రామ సమస్యలు పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ**



ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి ఎమ్మిగనూరు మండలం పెసలదిన్నె మరియు గార్లదిన్నె గ్రామాల్లో ఉన్న సమస్యలు పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలని ఈరోజు =ఖాఖీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ మాట్లాడుతూ పెసల దీన్నే మరియు గార్లదిన్నె గ్రామలలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి పంచాయతీ సెక్రెటరీ తన ఇష్టానుసారంగా వ్యవహరించడం జరుగుతుందని గ్రామాలలో డ్రైనేజీ కాలువలకు సంబంధించి ముఖ్యంగా గార్లదిన్నె గ్రామంలో రెండు నెలల క్రితం మున్సిపాలిటీ పనిచేసే కార్మికుడు అనారోగ్యంతో చనిపోతే దానిపైన పంచాయతీ సెక్రెటరీ గారు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని రెండు నెలల నుండి డ్రైనేజీ కాలువలు క్లీన్ చేయకపోవడంతో ఎక్కడ మురికి నీళ్లు అక్కడ ఆగి వాటిపైన దోమలు ఈగలు కూర్చుని పిల్లలకు గ్రామ ప్రజలకు తీరని ఇబ్బంది కలిగిస్తూ అనారోగ్య పాలు కావడం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం అదేవిధంగా గ్రామాల్లో ఎలాంటి శానిటేషన్ కూడా చేయడం లేదని కొత్తగా వేసినటువంటి వీధి బల్బులు కూడా కొన్ని చెడిపోవడం జరిగిందని అవే కాకుండా కొన్ని స్తంభాలకు అసలు వీధి బలుపులే వారు ఆగ్రహానికి గురి అయ్యారు నీటి సమస్య గురించి అయితే చెప్పుకోవలసినటువంటి వీటి పైన పంచాయతీ సెక్రెటరీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అదేవిధంగా తనని ఎవరు అడిగేటటువంటి వారు లేరని తన ఇష్టానుసారంగా గ్రామస్తులుకు అందుబాటులో లేకపోవడం తగదని వారు అన్నారు ఇకనైనా ఇకనైనా అధికారులు స్పందించి ఆయన పైన విచారణ జరిపి సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పథకం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి.....

**బీసీ ఎస్సీ ఎస్టీ యుఎస్ఎఫ్ఐ.మ్యానరీట్రీ విద్యార్థి సమాఖ్య, ఆర్ పి ఎస్ ఎఫ్**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



దేశం మొత్తం ఘనంగా జరుపుకునే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కర్నూలు జిల్లా విద్యాశాఖ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి విద్యార్థి సంఘ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సందె పోగు ఉదయ్ కుమార్ బీసీ ఎస్సీ ఎస్టీ. మైనార్టీ విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు శేఖర్ నాయుడు, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అఫ్రిది పత్రికా సమావేశంలో మాట్లాడుతూ జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కర్నూలు నగరంలోని బి క్యాంపు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన కార్యక్రమంలో భారీ జాతీయ జెండాను 20 30 సైజు జాతీయ పతాకాన్ని విద్యార్థులు పట్టుకున్నారు అదేవిధంగా చిన్న జాతీయ జెండాలతో విద్యార్థులు నృత్యం చేశారు అయితే ఈ భారీ జాతీయ జెండాకు మధ్యలో అశోక చక్రం లేకపోవడం పై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి మౌర్య సామ్రాజ్యంలోని అశోక చక్రానికి జాతీయ జెండాలో విశిష్ట ప్రాధాన్యత ఉందని భారత దేశ ప్రాణానికి ప్రతీకగా దేశ ఐక్యత స్వాతంత్రం అత్యంత విలువలు గౌరవ ప్రధంగా జాతీయ జెండాను ఎలా ప్రదర్శించాలో నేర్పించవలసిన ఉపాధ్యాయులే అలంకారప్రాయంగా జాతీయ జెండాను చూడటం దుర్మార్గమని ఇది పౌరులుగా ఎదిగే విద్యార్థులకు జెండాను ప్రదర్శించడంలో క్రిష్ణగిరి కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్,

అక్కడ పి ఈ టి. ల పై తక్షణమే చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతశాఖ అధికారులు వీరికి ప్రశంసా పత్రాన్ని ఇవ్వటాన్ని తీవ్రంగా తప్పుపట్టారు తక్షణమే విద్యాశాఖ అధికారులపై ఫ్లాగ్ కోడ్ 2002 ఆర్టికల్ 51ఆ ప్రకారం పౌరుల నైతిక బాధ్యతగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు , కార్యక్రమంలో వినయ్ రాజు ప్రవీణ్ సందీప్ తదితరులు పాల్గొన్నారు

## హుస్నాబాద్, దుబ్బాక, చేర్యాల, గజ్వేల్ మున్సిపాలిటీలకు నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు

**ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ నోడల్ అధికారులను నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి-జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు.**

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని మంగళవారం జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపల్ ఎన్నికలలో అధికారులు అంకితభవంతో పనిచేసి ఎలాంటి తప్పులకు తావు లేకుండా మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమీదిని ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన అనంతరం జిల్లా కలెక్టర్ కె. హైమావతి కలెక్టరేట్ లో మున్సిపల్ ఎన్నికల జిల్లా నోడల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణలో మ్యాన్?పవర్ మేనేజ్?మెంట్, శిక్షణ, బ్యాలట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్?మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్?లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో ఆబ్జర్వర్లు తదితర కీలక అంశాలకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.

నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడమే జిల్లా యంత్రాంగం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ప్రతి అధికారి బాధ్యతాయుతంగా ఎలాంటి పొరపాటుకు తావులేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీసీఈఓ రమేష్, డిపిఆర్ఓ రవికుమార్, ఈడీ ఎస్సీ కార్పొరేషన్, డివిజనల్ పంచాయతీ అధికారి, సహకార అధికారి నాగేశ్వరరావు, ఎన్నికల శిక్షణ అధికారులు అయోధ్య రెడ్డి, రామస్వామి, అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రుద్రవరం ఆదర్శ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం.**



రుద్రవరంఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షత వహించగా తహసీల్దార్ ధోనే అల్ఫ్రెడ్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి ధోని ఆల్ఫ్రెడ్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా ప్రతిభ కనబరచాలని సూచించారు. విద్య, క్రీడలు, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. అభివృద్ధి లో దూసుకు పోతూ ఉన్నది అని అన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. గత విద్యా సంవత్సరంలో విద్యా, క్రీడలు, సైన్స్ ప్రాజెక్టులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న స్థానిక పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మీడియా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అందరం కలిసి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## జిల్లాలో రవాణా శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

**కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్?లో రవాణా శాఖ 'ఎ' గ్రేడ్ సాధించాలిజిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, జనవరి 27:-**



జిల్లాలో రవాణా శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.మంగళవారం కలెక్టరేట్?లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు కలెక్టర్ రాజకుమారి గణియా, రవాణా శాఖ ప్రజలకు అందించే సేవలపై డిటిసి, ఆర్టిఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా మాట్లాడుతూ.... నంద్యాల జిల్లాలో రవాణా శాఖ తరపున ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. గతంలో పాద పద్ధతి ప్రకారం వాహన రిజిస్ట్రేషన్లు ఏజెంట్ల ద్వారా చేయించి వాహనదారుల నుంచి అధిక డబ్బులు వసూలు చేయరాదన్నారు. జిల్లాలో వివిధ వాహనాలకు సంబంధించిన ప్రతి ఒక్కటి ఆన్లైన్ ప్రక్రియ ద్వారా జరగాలన్నారు. రవాణా శాఖ ద్వారా ప్రజలకు అందించే సేవలపై ఆర్టిజిఎస్ ద్వారా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలుస్తోందన్నారు. కావున రవాణా శాఖ అధికారులు సిబ్బంది తమ పరిధిలో జరిగే వాహన రిజిస్ట్రేషన్లు, ఫిట్నెస్ సర్టిఫికెట్లు జారీ చేయడం, వాహనాలకు ట్యాక్స్ విధించడం, లైసెన్సులు మంజూరు చేయడం,తదితర పనులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం వాహనదారుల నుంచి చలానా కట్టించాలన్నారు. కొంతమంది నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడం వల్ల జిల్లా పర్ఫార్మెన్స్ తగ్గిపోయే అవకాశం ఉందన్నారు.

రవాణా శాఖ అధికారులు, సిబ్బంది ప్రభుత్వ నిబంధనల ప్రకారం విధులు నిర్వహించి నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రవాణా శాఖ పరిధిలో జరిగే పలు అంశాల గురించి ఆర్టీవోలకు కూలం కూషంగా వివరిస్తూ దిశ నిర్దేశం చేశారు.

## పిజిఆర్ఎస్ , రెవిన్యూ క్లినిక్స్‌లో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి**

**కర్నూలు , జనవరి 27**

:– పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్స్ ల లో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అధికారులను ఆదేశించారు.మంగళ వారం జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆర్ డి ఓ లు , తహసీల్దారులు, మండల సర్వేయర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి రెవిన్యూ క్లినిక్ , పి జి ఆర్ ఎస్ , ఐ వి ఆర్ ఎస్ ,మ్యూటేషన్స్ , ఇతరులు , క్యాస్ట్ సుమోటో ,పి పి బి మరియు రీసర్వే ల పై సమీక్షించి పలు సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...తహసీల్దారులు వచ్చిన అర్జీ ల ను పరిశీలించుకొని త్వరగా సమస్యను పరిష్కరించలని అధికారులను ఆదేశించారు. 22 ఏ, చుక్కల భూముల సమస్యలు ఆర్ డి ఓ ద్వారా ఆర్డర్ ఇచ్చిన తరువాత మాత్రమే క్లోజ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆర్ ఓ ఆర్ , ల్యాండ్ కంపెన్సేషన్ , అసైన్మెంట్ , ఎక్స్టెంట్ వెరియేషన్ అవి మళ్ళీ తిరిగి ఓపెన్ కాకుండ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రాఫ్ట్ పట్టాదార్ పాస్ బుక్ పంపిణి, ఈ కే వై సి ల పై సమీక్ష చేస్తామని, పొరపాట్లకు తావు లేకుండా సక్రమంగా చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. క్యాస్ట్ సుమోటో కేసులలో మైగ్రేటెడ్,చనిపోయిన,అందుబాటులో లేనివారి కేసులను వెంటనే పరిష్కరించాలని జేసీ ఆదేశించారు. రీ సర్వే లో ఎక్స్టెంట్ వెరియేషన్ లేకుండా ఉండాలని సర్వే లో సమస్యలు ఉండరాదని జె సి ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్ డి సి నాగప్రసూన, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, ప్రకాష్ బాబు , ఎడి సర్వే మునికన్నన్ , వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదోని , పత్తికొండ , కర్నూలు ఆర్డీవోలు అజయ్ కుమార్ , భరత్ నాయక్ , సందీప్ కుమార్ , తాహసిల్దార్లు మరియు మండల సర్వేయర్లు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ఫిబ్రవరి 10 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



**ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి జనవరి 27**

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు. ఆలయ ఆవరణలోని శ్రీ మేధా దక్షిణామూర్తి సన్నిధి వద్ద బ్రహ్మోత్సవాలకు సంబంధించి గోడపత్రికలు ఆహ్వాన పత్రికలను ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కొట్టేసాయి ఈవో బాపిరెడ్డి లతో కలిసి ఆవిష్కరించారు.

వివరాలు..: 10 న భక్త కన్నప్ప ధ్వజారోహణం, 11 న స్వామి అమ్మవార్ల ధ్వజారోహణం, 12 న భూత, శుక వాహనం 13 న రావణ, మయూర వాహన సేవ, 14 న శేష యాళీ వాహన సేవ, 15 న మహాశివరాత్రి నంది, సింహ వాహన సేవ, అర్ధరాత్రి న లింగోద్భవ దర్శనం, 16 న ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం, 17 న కళ్యాణోత్సవం గజ, సింహ వాహన సేవలు, 18 న సభాపతి కళ్యాణం, 19 న కైలాసగిరి ప్రదక్షిణోత్సవం రాత్రి అశ్వ, సింహ వాహన సేవలు, 20 న ధ్వజారోహణం, 21 న పల్లకి సేవ, 22 న ఏకాంత సేవ, 23 న దేవత మూర్తుల శాంతి అభిషేకాలతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి

## వైభవంగా గజోత్సవం.

**హోళగుంద, ఉదయం న్యూస్**



:మండల కేంద్రంలో స్థానిక కొండ గుహలో స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామీ గజోత్సవం గురువారం రమణీయంగా జరిగింది.అలాగే ఉదయం నుంచి స్వామి వారి సన్నిధిలో ఆలయ ధర్మకర్త హెచ్.రాజపంపన్న గౌడ,భారత్ యూత్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు శివశంకర్ గౌడ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అభిషేకం,కుంకుమార్చన, ఆకుపూజ,పెద్ద ఎత్తున పూల మాలలతో స్వామి వారిని అలంకరించారు.సాయంత్రం 6:45 నిమిషాలకు గజోత్సవం సందర్భంగా తేరు బజారు ప్రాంగణం చిన్నారుల జయ జయ ధ్వనులతో మారుమోగింది. నేడే శ్రీధర్ సిద్దేశ్వర స్వామి మహారథోత్సవం అన్ని ఏర్పోర్ట్ పూర్తిగా ఆలధర్మకట్ట రాజా పంపనగౌడ మాట్లాడుతూ దీపాలతో పెద్దతనం పూలమాలతో అలంకరణలు వచ్చే భక్తులకు రెండు రోజులపాటు అన్నదానం ఉంటుందన్నారు

## ఉత్తమ పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన సర్పంచులు

**ఉదయం న్యూస్: దేవనకొండ**
**జనవరి 27**



దేవనకొండ మండలం లోని పంచాయతీ కార్యదర్శి రాముడు యాదవ్ కి ఉత్తమ పంచాయతీ కార్యదర్శి గా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి చేతుల మీదుగా ప్రసంశ పత్రం అందుకున్నందుకు గాను మండలం కార్యాలయం లో యంపిడిఓ జ్యోతి మరియు కర్నూల్ జిల్లా సర్పంచుల అధ్యక్షులు తెర్నేకల్ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్, మరియు అన్నీ గ్రామాల సర్పంచు ల ఆధ్వర్యంలో రాముడు యాదవ్ కి సన్మానం చేయటం జరిగింది. రాముడు యాదవ్ ఇంకా ఎన్నో పదవులు పదోన్నతి పొంది ఈలాంటి అవార్డు లు ఎన్నో పొందాలి అని తెర్నేకల్ సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమం లో పల్లెదొడ్డి, పాలకుర్తి, నెల్లిబండ, పీ కోటకొండ,చెల్లిల చెలిమల,సర్పంచులు మరియు పంచాయతీ కార్యదర్శిలు, మండలం సిబ్బంది పాల్గున్నారు.

## బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి.

**జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**

**కర్నూలు, జనవరి 27:-**

బాల కార్మికులను పూర్తిగా నిర్మూలించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు..మంగళవారం కలెక్టరేట్ కార్యాలయంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, పునరావాసం పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ వారి ఆదేశాల మేరకు జనవరి 26 వ తేది నుండి మార్చి 31 వ తేదీ వరకు నిర్వహించే చైల్డ్ లేబర్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికులను గుర్తించి వారిని పునరావాస కేంద్రాలకు పంపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా సంబంధిత యాజమాన్యాలను సెక్షన్ 3ూ ప్రకారం కోర్టులో హాజరుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రక్షించబడిన పిల్లలకు కౌన్సెలింగ్ ఇచ్చి, అవసరమైతే సోషల్ వెల్ఫేర్, బి.సి. వెల్ఫేర్ లేదా ఎడ్యుకేషన్ డిపార్ట్?మెంట్ హాస్టళ్లలో చేర్పించాలన్నారు. అలాగే వారికి మెడికల్ ఎగ్జామినేషన్ మరియు సైకియాట్రిస్ట్ ద్వారా కౌన్సెలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. బాలకార్మికులను సరఫరా చేసే మధ్యవర్తుల మీద కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత 3 నెలల్లో తనిఖీలు నిర్వహించి ఎన్ని కేసులు నమోదు చేశారని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ప్రశ్నించగా, ప్రతి బుధవారం 'ఆపరేషన్ ముస్కాన్' మరియు ఇతర తనిఖీలు నిర్వహిస్తున్నామని, ఇద్దరిని పట్టుకున్నామని కార్మిక శాఖ అధికారి కలెక్టర్ కి వివరించారు.. కేవలం బుధవారం మాత్రమే కాకుండా, వారంలో వేర్వేరు రోజుల్లో ఆకస్మిక తనిఖీలు చేయాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు.. కార్మిక శాఖ అధికారులు వారానికి ఎన్ని తనిఖీలు చేశారనే ఫోటోలు, వివరాలను డేట్ మరియు టైమ్ స్టాంప్?తో సహా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారికి సమర్పించాలని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని ఆదేశించారు. కార్మిక సిబ్బంది పనితీరు సరిగ్గా ఉండాలని, ఏదైనా తేడా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటానని కలెక్టర్ కార్మిక శాఖ అధికారిని హెచ్చరించారు..

సమావేశంలో కార్మిక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ పిడి విజయ, డిఈఓ సుధాకర్, సాంఘిక సంక్షేమ అధికారి రాధిక, ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ జుబేదాబేగం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, తదితరులు పాల్గొన్నారు.



**నంద్యాల పట్టణం బొమ్మల సత్రం లోని ఏపీ మోడల్ స్కూల్ వంటగదిని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గారు**

## ఏప్రిల్ 23 వరకు ఎల్.ఆర్.ఎస్. గడువు పొడిగింపు.

**కమిషనర్ ఎన్. మౌర్య.**



అనధికారిక లే ఔట్ల క్రమబద్ధీకరణ కొరకు ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు దాఖలు గడువు ఏప్రిల్ 23 వరకు పొడిగించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న అనధికారిక లేఔట్ల లోని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునేందుకు ఏప్రిల్ 23 వరకు మూడు నెలల పాటు ప్రభుత్వం అవకాశం కల్పించారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మూడు నెలల అనంతరం అనధికారిక లేఔట్లలో గల ప్లాట్ల యందు భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబోమని కమిషనర్ ఎన్.మౌర్య ఆ ప్రకటనలో తెలిపారు.

ఉదయం న్యూస్
ఎడిటర్: సి. శేఖర్ యం


# న్యూఇయర్‌కు ముందు ఇన్ఫోసిస్ కీలక ప్రకటన..




ఈ ఏడాది చాలా వరకు ఐటీ కంపెనీలు తీవ్ర ఒడుదొడుకుల్ని ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. టీసీఎస్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఇలా చాలా కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య తగ్గింది. ఉద్యోగులకు వేతనాల పెంపు కూడా వాయిదా వేశాయి. అయితే ఇప్పుడు దేశంలోని రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫీ.. కీలక ప్రకటన చేసింది. ఉద్యోగుల్లో చాలా మంది లెటర్స్ పంపించింది. కొత్త సంవత్సరానికి ముందు ప్రముఖ ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ కీలక ప్రకటన చేసింది. ఉద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పింది. చాలా ఐటీ కంపెనీలు జీతాల పెంపును ఏప్రిల్- జూన్ త్రైమాసికంలో చేపట్టాల్సి ఉండగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. దేశీయ అగ్రగామి ఐటీ సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ మాత్రమే ఉద్యోగులకు వేతనాల పెంపు అమలు చేసింది. మిగతా సంస్థలు ఇన్ఫోసిస్, టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా ఏవీ ఉద్యోగులకు జీతాలు పెంచలేదు. ఇదే సమయంలో కొన్నేమో పూర్తిగా ఈ ఆర్థిక త్రైమాసికానికి నిలిపివేశాయి. ఇంకొన్ని నవంబర్, డిసెంబర్‌లో ఇస్తామని ప్రకటించాయి.

ఇదే క్రమంలో జీతాల పెంపుపై 5 నెలలుగా వాయిదా వేస్తూ వచ్చిన ఇన్ఫోసిస్ సంస్థ ఇప్పుడు జీతాల పెంపుపై ఎట్టకేలకు స్పష్టత ఇచ్చింది. వేతనాల పెంపు చేపడుతున్నట్లు ప్రకటించింది. పెరిగిన జీతాలు నవంబర్ 1 నుంచే అమలవుతాయని వెల్లడించింది. ఇప్పటికే చాలా మంది ఉద్యోగులకు సదరు శాలరీ రివిజన్ లెటర్స్ అందించింది.

అయితే వేతనాల పెంపు ఉద్యోగులు అందరికీ వర్తించదని స్పష్టం చేసింది ఇన్ఫీ. 2021 అక్టోబర్ తర్వాత జూనియర్ స్థాయిలో సంస్థలో చేరిన ఉద్యోగులకు, ఇంకా 2021 అక్టోబర్ తర్వాత చేరిన మేనేజర్ స్థాయి సిబ్బందికి వేతనాల పెంపు లిస్ట్‌లో చోటు దక్కలేదు. దీనిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇప్పటిదాకా 60 శాతం మంది ఉద్యోగులకు వేతనాలు పెరిగే అవకాశం ఉండగా.. ఈ పెంపు సుమారు 7 శాతం నుంచి 10 శాతం మధ్యలో ఉంటుందని సమాచారం.

సాధారణంగా ఐటీ కంపెనీలు జూన్‌తో ముగిసిన త్రైమాసికంలోనే వేతనాల పెంపు అమలు చేయాల్సి ఉంటుంది. ఏప్రిల్ 1 నుంచే పెరిగిన వేతనాలు అమల్లోకి రావాలి. టీసీఎస్ మినహా అన్ని కంపెనీలు ఈ ఆర్థిక సంవత్సరం వాయిదా వేయడం గమనార్హం. విప్రోలో.. ఎక్కువ జీతాలు తీసుకుంటున్న వారికి కాకుండా.. పనితీరు బాగుండి.. తక్కువ జీతం తీసుకుంటున్న వారికి వేతనాల పెంపు ఉంటుందని రిపోర్టులు హైలైట్ చేశాయి.

రెండు సార్లు జీతాల పెంపును వాయిదా వేసిన టెక్నాలజీస్ ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ ఉద్యోగులకు వేతనాల పెంపు నిలిపివేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించింది. అమెరికా ఐటీ దిగ్గజం అసెంచర్ కూడా ఈ సంవత్సరం.. భారత్, శ్రీలంకల్లోని తమ ఉద్యోగులు అందరికీ వేతనాల పెంపు ఉండదని.. కీలక విభాగాల్లోని ఉద్యోగులకు మాత్రమే ఉంటుందని స్పష్టం చేసింది.

# విస్తరిస్తున్న వ్యాపార సామ్రాజ్యం!

దిగ్గజ వ్యాపారవేత్త గౌతమ్ అదానీ తన వ్యాపార సామ్రాజ్యాన్ని క్రమంగా విస్తరించుకుంటున్నారు. ఇప్పటికే దాదాపు అన్ని రంగాల్లో తన సత్తా చాటుతున్న అదానీ కొంత కాలంగా మీడియా వ్యాపారాలపైనా దృష్టి సారిస్తున్నారు. ఇప్పుడు ప్రముఖ న్యూస్ ఏజెన్సీలో సగానికిపైగా వాటా కొనుగోలు చేయడం విశేషం. అయితే ఈ డీల్ ఎంత మొత్తానికి జరిగిందో స్పష్టత లేదు. ఆసియాలో రెండో అత్యంత కుబేరుడు, అదానీ గ్రూప్ ఛైర్మన్ ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ.. తన మీడియా వ్యాపారాన్ని మరింత విస్తరిస్తున్నారు. ఇప్పుడు న్యూస్ ఏజెన్సీ ఐఏఎన్ఎస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల్ని కొనుగోలు చేశారు. ఈ డీల్ విలువ ఎంత మొత్తం అనేది స్పష్టత లేదు. అదానీ గ్రూప్‌కు చెందిన మీడియా నెట్‌వర్క్స్ లిమిటెడ్ ద్వారా 50.50 శాతం వాటా కొనుగోలు చేసినట్లు అదానీ గ్రూప్.. ఈ మేరకు రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. గత సంవత్సరం మార్చిలో బిజినెస్, ఫైనాన్షియల్ న్యూస్ అందించే



క్వింటిలియన్ బిజినెస్ మీడియా కొనుగోలుతో మీడియా రంగంలోకి అడుగుపెట్టిన గౌతమ్ అదానీ.. అదే సంవత్సరం డిసెంబర్‌లో 65 శాతం వాటా దక్కించుకున్నారు. ఇప్పుడు ఐఏఎన్ ఎస్ న్యూస్ ఏజెన్సీలో కూడా మెజార్టీ వాటా కొనుగోలు చేయడం విశేషం. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఆదాయం రూ. 11.86 కోట్లు. దీంతో లాభాల్లోని సంస్థనే అదానీ కొనుగోలు చేసినట్లయింది. ఏకంగా 50 శాతానికిపైగా వాటా కొనడం విశేషం. తాజా కొనుగోలుతో ఐఏఎన్ఎస్ కార్యకలాపాలు సహా మేనేజ్‌మెంట్ వ్యవహారాల్ని ఇక మీదట చూస్తుంది. ఇంకా.. ఐఏఎన్ఎస్‌తో డైరెక్టర్లను నియమించే హక్కులు కూడా దఖలు పడినట్లు సదరు కంపెనీ పేర్కొంది. విస్తరిస్తున్న అదానీ సామ్రాజ్యం.. గౌతమ్ అదానీ 1988 సంవత్సరంలో ఒక సాధారణ సరకుల వ్యాపారిగా జీవితం ప్రారంభించారు. తర్వాత 13 ఓడరేవుల్ని, 8 విమానాశ్రయాల్ని తమ అధీనంలోకి తీసుకొని.. భారత ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలోని అతిపెద్ద ప్రైవేట్ వ్యాపారవేత్తలా నిలిచారు. ఇంకా ఆయన కోల్, డేటా సెంటర్స్, ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ సహా రాగి ఉత్పత్తి, సిమెంట్ రంగాల్లోకి కూడా తమ బిజినెస్‌ను విస్తరించారు. ఇంతేకాదు త్వరలో ప్రైవేట్ నెట్‌వర్క్ ను ఏర్పాటు చేసేందుకు 5టెలికాం స్పెక్ట్రమ్‌ను కూడా కొనుగోలు చేశారు. ఈ విధంగా అదానీ అంచెలంచెలుగా తన వ్యాపార సామ్రాజ్యం విస్తరి స్తూనే ఉన్నారు. అదానీ ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో టాప్-20లో ఉన్నారు. ఆసియాలో ముకేశ్ అంబానీ తర్వాత రెండో స్థానంలో నిలి చారు. ఇటీవల అదానీ స్టాక్స్ పుంజుకుంటున్న తరుణంలో ఈయన నంబర్‌వన్‌కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# ఐఫోన్ యూజర్లకు కేంద్రం అలర్ట్..

మొన్నటికి మొన్న శాంసంగ్ యూజర్లకు కేంద్రం అలర్ట్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు దిగ్గజ మొబైల్ బ్రాండ్.. యాపిల్ వినియోగదారులు కూడా తమ ఫోన్లు అప్‌డేట్ చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీ సెర్ట్-ఇన్ హెచ్చరించింది. యాపిల్ ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు తెలిపింది.

అయితే మీకో హెచ్చరిక. కేంద్రం ఇప్పుడు ఐఫోన్ వినియోగదారులు సహా యాపిల్ ఉత్పత్తులు అన్నింటికీ కేంద్ర ప్రభుత్వం తాజాగా హై-రిస్క్ అలర్ట్ ఇచ్చింది. కొద్దిరోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ వినియోగదారులకు కేంద్రం అలర్ట్ జారీ చేసింది. యాపిల్ సంస్థకు చెందిన చాలా ఉత్పత్తుల్లో సెక్యూరిటీ లోపాలు ఉన్నట్లు గుర్తించామని కేంద్రప్రభుత్వానికి చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ (కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా) వెల్లడించింది. దీనితో యూజర్ల వ్యక్తిగత డేటాను హ్యాకర్లు దొంగలించే ప్రమాదం ఉన్నట్లు హెచ్చరించింది. యూజర్స్ వెంటనే.. తమ ఉత్పత్తుల్ని లేటెస్ట్ సెక్యూరిటీ అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది.

ఐఫోన్, మ్యాక్ బుక్, యాపిల్ వాచ్, యాపిల్ టీవీ ఆపరేటింగ్ సిస్టమ్‌లతో పాటు సఫారీ బ్రౌజర్లలో ఈ భద్రతా పరమైన లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ తన అడ్వైజరీలో వెల్లడించింది. 'యాపిల్ ఉత్పత్తుల్లో పలు సెక్యూరిటీ లోపాలు బయటపడ్డాయి. దీని వల్ల హ్యాకర్స్.. యాపిల్ ఉత్పత్తుల్లోని భద్రతా పరిమితుల్ని అధిగమించి యూజర్ల వ్యక్తిగత సమాచారం తస్కరించే ప్రమాదముంది.' అని తెలిపింది. ఈ లోపాల్ని



హ్యాకర్స్ గుర్తించి చొరబడితే వాళ్లు సెక్యూరిటీ పరిమితుల్ని బైపాస్ చేయగలరని.. ఏకపక్షంగా కోడ్‌ను ఎగ్జిక్యూట్ చేసి సున్నితమైన సమాచారం దొంగలించగలరని సెర్ట్ ఇన్ పేర్కొంది.

ఐప్యాడ్ 17.2 కంటే ముందు వర్షన్లు, ఐఓఎస్, ఐప్యాడ్ ఓఎస్ 16.7.3 కంటే ముందు వెర్షన్లు, మ్యాక్ సొనోమా 14.2, వెంట్యురా 13.6.3, మానిటరీ 12.7.2, యాపిల్ టీవీ 17.2, యాపిల్ వాచ్ 10.2, సఫారీ 17.2 కంటే ముందు వెర్షన్లలో ఈ లోపాల్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ వెల్లడించింది. కాగా.. యాపిల్ ఉత్పత్తులకు కేంద్రం గతంలో కూడా పలుమార్లు ఇలాంటి అలర్ట్స్ జారీ చేసింది. ఇక 2 రోజుల కిందట శాంసంగ్ స్మార్ట్‌ఫోన్ యూజర్లకు కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. ఆండ్రాయిడ్ 11,12,13,14తో పనిచేసే శాంసంగ్ ఫోన్లలో భద్రతా పర లోపం ఉందని.. దీనివల్ల వ్యక్తులకు తెలియకుండానే వ్యక్తిగత డేటాను హ్యాకర్స్ దొంగిలించే ప్రమాదం ఉందని పేర్కొంది. అందుకే యూజర్లు ఫోన్ సెట్టింగ్సుల్లోని ఎబౌట్ డివైజ్‌లోకి వెళ్లి లేటెస్ట్ సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసుకోవాలని యూజర్లకు సెర్ట్- ఇన్ సూచించింది.

# ఇక వెయిటింగ్ లిస్టే ఉండదు..

భారతీయ రైల్వే సరికొత్త ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ప్రయాణికుల డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని.. వారికి తగినట్లుగా రైళ్లను అందుబాటులో ఉంచేందుకు సిద్ధమైంది. దీంతో ఇకపై రైల్వే టికెట్ బుక్ చేసిన సమయంలో వెయిటింగ్ లిస్టే లేకుండా చూసేందుకు యోచిస్తోంది. దీంట్లో భాగంగా ఇండియన్ రైల్వేస్ రానున్న 15 సంవత్సరాలలో ఏకంగా రూ. లక్ష కోట్ల విలువైన రైళ్లు కొనుగోలు చేయనుంది. వెయిటింగ్ లిస్టే లేకుండా చేసేందుకు ఇండియన్ రైల్వేస్.. సరికొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీని కోసం రానున్న 15 సంవత్సరాల్లో సుమారు రూ. లక్ష కోట్లు విలువచేసే కొత్త రైళ్లు కొనుగోలు చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈ విషయాన్ని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఒక జాతీయ వార్తా సంస్థకు తెలిపారు. ప్రస్తుతం ఉన్నటువంటి పాత రైళ్ల స్థానంలోనే సుమారు 7 నుంచి 8 వేల కొత్త రైళ్లు కొనుగోలు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. రానున్న నాలుగైదు సంవత్సరాలలోనే వీటి కోసం టెండర్లు ఆహ్వానించనున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికుల రద్దీకి తగ్గినట్లుగానే ట్రైన్లను అందుబాటులో ఉంచాలని భావిస్తోంది రైల్వే శాఖ. దీంట్లో భాగంగా ట్రైన్ల సంఖ్యను పెంచనుంది. దీనితో పాటు ట్రాక్స్, భద్రతాపరమైన టెక్నాలజీని కూడా మెరుగుపరచనుంది. ప్రస్తుతం రైల్వే శాఖ రోజుకు 10,754 ట్రిప్స్ నిర్వహిస్తోంది. వెయిటింగ్ లిస్ట్ తగ్గించేందుకే అదనంగా మరొక 3 వేల ట్రిప్స్ పెంచాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కొవిడ్-19 ముందటి పరిస్థితితో పోలిస్తే... రైల్వే 568 ట్రిప్పుల్ని అదనంగా నిర్వహిస్తుండటం విశేషం. దీనివల్ల ఏటా 700 కోట్లమంది ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు చేరుతున్నారని చెప్పొచ్చు. 2030 కల్లా ఈ సంఖ్య 2030 కల్లా 1000 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తుంది రైల్వే శాఖ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రైల్వేకు రూ. 2.4 లక్షల కోట్ల బడ్జెట్ కేటాయించగా దీంట్లో 70 శాతం వరకు నిధుల్ని వినియోగించినట్లు తెలిపారు అశ్వినీ వైష్ణవ్. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేసరికి దేశవ్యాప్తంగా 5 నుంచి 6వేల కిలోమీటర్ల మేర కొత్త ట్రాక్స్ నిర్మాణం పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. 2022-23లో రోజుకు 14కిలోమీటర్ల మేర ట్రాక్స్ నిర్మించగా.. ఈ సంవత్సరం సగటున రోజుకు 16 కిలోమీటర్ల మేర కొత్త ట్రాకుల నిర్మాణం చేపడుతున్నట్లు వెల్లడించారు.

# పర్యాటకులకు మాస్కులు తప్పనిసరి..



.ప్రపంచానికి ప్రాణ భయాన్ని చూపించిన కరోనా వైరస్ మరోసారి విజృంభించే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పూర్తిగా తగ్గిపోయిందని భావిస్తున్న కొవిడ్ మహమ్మారి మరోసారి బుసలు కొడుతోంది. క్రిస్మస్ పండుగ, ఆ తర్వాత న్యూ ఇయర్ వేడుకలు జరగనున్న నేపథ్యంలో.. కరోనా కేసుల్లో పెరుగుదల కనిపించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మళ్లీ కరోనా మహమ్మారి తన విశ్వ రూపం చూపిస్తుందా అని ప్రపంచ దేశాలు తీవ్ర ఆందోళన చెందుతున్నాయి. 2019 లో వెలుగు చూసిన కొవిడ్ మహమ్మారి మానవాళిని మొత్తం 2 ఏళ్ల పాటు వణికించింది. కరోనా వైరస్ సోకి జనం పిట్టల్లా రాలిపోవడం, శ్వాస కోస సమస్యలతో బాధపడుతుండటం వంటి భయానక దృశ్యాలు ఇప్పటికీ కళ్ల ముందు కనిపిస్తూనే ఉన్నాయి. ప్రస్తుతం కొవిడ్ పూర్తిగా అంతం అయిందని సంతోషించేలోపే మరోసారి ప్రపంచంపై పడగ విప్పేందుకు సిద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే కొత్త కేసులు పెరుగుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలోనే సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. న్యూ ఇయర్ రానున్న నేపథ్యంలో ఆ దేశంలోకి వచ్చే ప్రయాణికులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ఆదేశాలు జారీ చేసింది. వీటితోపాటు ఎయిర్‌పోర్టుల్లో థర్మల్ స్కానర్లు కూడా ఏర్పాటు చేసింది.

మాస్కులను తప్పనిసరి చేస్తూ సింగపూర్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి ఎయిర్‌పోర్టులకు వచ్చే ప్రయాణికులు ఖచ్చితంగా మాస్క్‌ను ధరించాలనే మళ్లీ నిబంధనను అమల్లోకి తీసుకొచ్చింది. దీంతోపాటు ప్రయాణికుల శరీర ఉష్ణోగ్రత కొలిచేందుకు థర్మల్ స్కానర్‌లను కూడా మళ్లీ ఏర్పాటు చేసింది. కరోనా వైరస్‌కు సంబంధించిన కొత్త వేరియంట్ల కారణంగా ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధులు శరవేగంగా వ్యాప్తి చెందుతుండటంతో సింగపూర్ ప్రభుత్వం మళ్లీ ఈ నిబంధనలను తీసుకువచ్చింది. ఫ్లూ, న్యుమోనియా, ఇతర శ్వాస సంబంధిత వ్యాధులను నియంత్రించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు సింగపూర్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రజల్లో రోగ నిరోధక శక్తి తగ్గడంతో పాటు క్రిస్మస్, న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా ఎక్కువ మంది ప్రయాణాలు చేస్తూ.. చాలామందిని కలుస్తుంటారని.. దీని వల్ల వైరస్ వ్యాప్తి ఎక్కువయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే ముందు జాగ్రత్త చర్యలుగా ఈ కొవిడ్ నిబంధనలను అమలు చేస్తున్నట్లు చెప్పింది. అయితే సింగపూర్ కంటే ముందే ఇండోనేసియా ఇలాంటి ముందు జాగ్రత్త చర్యలను మొదలు పెట్టింది. కొవిడ్ కేసులు పెరుగుతున్న దేశాలకు వెళ్లొద్దని ఇండోనేసియా పౌరులకు ఆ దేశ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సూచనలు చేసింది. రెండు డోసుల వ్యాక్సినేషన్ పూర్తి చేసుకోవాలని.. మాస్కులు ధరించి.. ఇతర కొవిడ్ నిబంధనలు తప్పనిసరి పాటించాలని కోరింది. దక్షిణాసియాలోని వివిధ దేశాల్లో మళ్లీ కొవిడ్ నిబంధనలు, ఆంక్షలు తీసుకువస్తుండటంతో ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కరోనా వైరస్ నియంత్రణకు ప్రభుత్వం కఠినమైన నిబంధనలను పునరుద్ధరించాలని చూస్తోందని.. సింగపూర్ డిప్యూటీ ప్రధాని లారెన్స్ వాంగ్ ఇటీవల తన ఫేస్‌బుక్ ఖాతాలో పేర్కొనడంతో సింగపూర్‌వాసుల్లో తీవ్ర భయాందోళనలు ప్రారంభమయ్యాయి.

# ఆగంతకుడు బెదిరింపులు

పారిశ్రామికవేత్త రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని, గతంలో సైరస్ మిస్త్రీకి రోడ్డు ప్రమాదం జరిగినట్టే ఆయనకు కూడా జరుగుతుందని ఓ వ్యక్తి ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడిన విషయంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనతో పోలీసులు అప్రమత్తమయ్యారు. భద్రతను పెంచి, ఆ ఫోన్ కాల్ కోసం దర్యాప్తు చేపట్టడంతో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఐదు రోజుల కిందట ఇంటి నుంచి తప్పిపోయిన పుణే యువకుడే ఈ ఫోన్ చ్టేసినట్టు తేలింది. పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు బెదిరింపులు రావడం కలకలం రేపింది. ఇటీవల ముంబయి పోలీసు కంట్రోల్ రూమ్‌కు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి.. రతన్ టాటా ప్రాణాలకు ముప్పు ఉందని హెచ్చరించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఆయనకు భద్రతను పెంచాలని.. లేదంటే సైరస్ మిస్త్రీకి పట్టిన గతే పడుతుందని బెదిరించినట్లు పేర్కొన్నాయి. బుధవారం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు రతన్ టాటాకు భద్రతను పెంచి, కొన్నిచోట్ల తనిఖీలు కూడా చేపట్టినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అదే సమయంలో కంట్రోల్ రూమ్‌కి ఫోన్ చేసిన వ్యక్తి గురించి ఆరా తీశారు. కర్ణాటక నుంచి ఆ ఫోన్ కాల్ వచ్చినట్లు గుర్తించారు. అక్కడకు చేరుకుని నిందితుడ్ని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడిని పుణెకు చెందిన ఎంబీఏ గ్రాడ్యుయేట్‌గా గుర్తించామని పోలీసులు వెల్లడించారు. అతడు, కొద్ది రోజుల క్రితమే ఇంటి నుంచి వెళ్లిపోయిన అతడు. కర్ణాటకలో ఉన్నట్టు తేలింది. అక్కడ నుంచి ముంబయి పోలీసులకు ఫోన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడయ్యింది. యువకుడు మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించాయి. అతడ్ని పుణే పోలీసులకు అప్పగించారు. ఐదు రోజుల కిందటే అతడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ గతేడాది సెప్టెంబరులో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. అహ్మదాబాద్ నుంచి ముంబయికి రోడ్డు మార్గంలో వెళుతుండగా ఆయన వాహనం డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మిస్త్రీతో పాటు కారులో ఉన్న మరో వ్యక్తి కూడా ప్రాణాలు కోల్పోయారు.

# అరేబియా సముద్రంలో నౌక హైజాక్.. రంగంలోకి దిగిన భారత నౌకాదళం

ఆరేబియా సముద్రంలో ఓ వాణిజ్య నౌకను సముద్రపు దొంగలు హైజాక్ చేశారు. నౌక నుంచి మేడే కాల్ రావడంతో భారత నౌకాదళం అప్రమత్తమైంది. ఐరోపా దేశం మాల్టాకు చెందిన ఎంవీ రుయెన్ వాణిజ్య నౌక... సోమాలియా తీరం మీదుగా వెళ్తుండగా హైజాక్‌కు గురయ్యింది. సముద్రపు దొంగలు చొరబడి నౌకను స్వాధీనం చేసుకున్నారు. దీంతో ఆ నౌక నుంచి మేడే కాల్ రావడంతో నేవీ అప్రమత్తమైంది. మారిటైమ్ పెట్రోల్ ఎయిర్ క్రాఫ్ట్, యుద్ధ నౌకను రంగంలోకి దిపింపినట్టు నేవీ శనివారం అధికారిక ప్రకటన వెల్లడించింది. 'డిసెంబరు 14న రాత్రి సమయంలో ఎంవీ రుయెన్ నౌక యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ పోర్టల్‌లో మేడే (అత్యవసర పరిస్థితిని తెలియజేసే) సందేశం పంపింది.. నౌకలోకి ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించారని ఆ మెసేజ్ సారాంశం. దీంతో భారత నేవీ వేగంగా స్పందించింది. అరేబియా సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్న నావల్ మారిటైం పెట్రోల్ ఎయిర్‌క్రాఫ్ట్, గల్ఫ్ ఆఫ్ ఎడెన్‌లో విధుల్లో ఉన్న యాంటీ పైరసీ పెట్రోల్ యుద్ధ నౌకను అప్రమత్తం చేసింది' అని నేవీ తెలిపింది. 'భారత నౌకాదళం ఈ ప్రాంతంలో మొదటి ప్రతిస్పందనదారుగా ఉండటానికి, అంతర్జాతీయ భాగస్వాములు, స్నేహపూర్వక దేశాలతో పాటు నేవీ విమానం, యుద్ధ నౌక అక్కడకు చేరుకున్నాయి. ప్రస్తుతం అది సోమాలియా తీరం దిశగా ప్రయాణిస్తోంది. దాని పైనుంచే నేవీ ఎయిర్‌క్రాఫ్ట్ ప్రయాణిస్తోంది. మరోవైపు, శనివారం తెల్లవారుజామున రుయెన్ నౌకను భారత యుద్ధనౌక విజయవతంగా అడ్డగించినట్లు నేవీ పేర్కొంది. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, నిశితంగా గమనిస్తున్నామని చెప్పింది. కాగా, 2017 తర్వాత సోమాలియా పైరెట్లు నౌకలపై జరిపిన అతిపెద్ద దాడి ఇదే. ఈ నేపథ్యంలోనే అరేబియా సముద్రంలో ప్రయాణిస్తున్న నౌకలకు యూకే నేవీ హెచ్చరికలు పంపింది. సోమాలియా తీరం సమీపంలో అప్రమత్తంగా ఉండాలని సూచిం చింది. పరిస్థితులు అనుమానాస్పదంగా ఉంటే తక్షణమే రిపోర్ట్ చేయాలని తెలిపింది. కాగా, గత నెలలో టర్కీ నుంచి భారత్‌కు వస్తున్న ఇజ్రాయేల్ నౌకను యెమెన్‌కు చెందిన హౌతి తిరుగుబాటు దారులు ఎర్ర సముద్రంలో హైజాక్ చేశారు. ఇజ్రాయేల్‌లో అత్యంత సంపన్నుడైన అబ్రహాం రామి ఉంగర్‌కు చెందిన రే కార్ క్యారియర్స్ సంస్థ పేరుతో ఉన్న ఈ నౌకను బ్రిటన్ కంపెనీ యాజమాన్యంలో జపాన్ నిర్వహిస్తోంది. గాజాపై ఇజ్రాయేల్ దళాల దాడులను వ్యతిరేకిస్తూ హమాస్‌కు మద్దతుగా హౌతీ తిరుగుబాటు దారులు ఈ చర్యకు ప్లాపడ్డారు.

తమ డిమాండ్లను నెరవేర్చుకోడానికి, తమ అనుచరులను విడిపించుకోడానికి తీవ్రవాదులు విమానలను హైజాక్ చేసిన ఘటనలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఓడలు, వాణిజ్య నౌకలను కూడా హైజాక్ చేసిన ఘటనలు చోటుచేసుకున్నాయి. తాజాగా, యూరప్ ఖండంలోని ఓ ద్వీప దేశం మాల్టాకు చెందిన ఓ వాణిజ్య నౌక అరేబియాన్ సముద్రంలో హైజాక్‌కు గురైంది. సోమాలియా వెళ్తున్న ఎంవీ రుయెన్ నౌకలోకి కొందరు సముద్రపు దొంగలు చొరబడ్డారు. ఆ నౌక నుంచి మేడే కాల్ వచ్చింది




సోమాలియా తీరం మీదుగా వెళ్తోన్న మాల్టా నౌక గురువారం రాత్రి హైజాక్‌కు గురైనట్టు మెసేజ్ యుద్ధ నౌక, ఎయిర్‌క్రాఫ్ట్‌ను పంపిన నౌకాదళం వాణిజ్య నౌకను భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది' అని ప్రకటనలో పేర్కొంది. హైజాక్‌కు గురైన ఆ నౌకలో 18 మంది సిబ్బంది ఉన్నారని, దానిపై వారు నియంత్రణ కోల్పోయినట్లు యూకే మెరైన్ ట్రేడ్ ఆపరేషన్స్ వెల్లడించింది. రుయెన్ నౌకకు సాయంగా భారత

# ఆరుసార్లు డెలివరీ.. అవాక్కైన కస్టమర్!

ఇంటిలో సరుకులు అయిపోవడంతో ఓ వ్యక్తి.. ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీలో ఆర్డర్ చేశాడు. తనకు అవసరమైన సామాన్లు ఎంపిక చేసి.. పేమెంట్ చేశాడు. తన ఖాతా నుంచి డబ్బులు డెబిట్ అయినా... ఆర్డర్ మాత్రం పెండింగ్ చూపింది. దీంతో మరోసారి ప్రయత్నించాడు. అప్పుడు కూడా అలాగే జరిగింది. చివరకు క్యాష్ ఆన్ డెలివరీ ఆప్షన్ పెట్టుకున్నా ఫలితం లేకపోవడంతో వేరే యాప్‌లో ఆర్డర్ చేసుకుని సరుకులు తెప్పించుకున్నాడు. ఆన్‌లైన్‌లో ఆర్డర్ చేసిన ఓ వ్యక్తికి విచిత్రమైన అనుభవం ఎదురయ్యింది. తాను ఆర్డర్ చేసిన వస్తువు ఆరుసార్లు డెలివరీ అయ్యింది. ఒకరి తర్వాత ఒకరు ఆరుగురు తన తలుపుతట్టడంతో అతడు షాకయ్యాడు. తనకు ఎదురైన ఈ అనుభవాన్ని కస్టమర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నాడు. హరియాణాలోని గురుగ్రామ్‌కు చెందిన ప్రణయ్ లోయ అనే వ్యక్తి ఇంట్లో సరకుల కోసం స్విగ్గీ యాప్‌లో ఆర్డర్ పెట్టారు. ఆన్‌లైన్‌లో నగదును చెల్లించినప్పటికీ ఆర్డర్ స్టేటస్‌లో మాత్రం 'క్యాన్సిల్' అని చూపించింది. మరోసారి ఆర్డర్ పెట్టినా అలాగే జరిగింది. దీంతో కొన్ని వస్తువులను మాత్రమే ఆర్డర్ చేసి.. క్యాష్ ఆన్ డెలివరీ అని పెట్టినా ఫలితం లేకపోయింది. దీంతో విసిగిపోయిన ప్రణయ్.. మరో యాప్‌లో ప్రయత్నించాడు. జెప్టో యాప్‌లో తనకు అవసరమైన సరకులను ఆయన ఆర్డర్ పెట్టుకున్నారు. అయితే, కాసేపటికి ప్రణయ్ ఫోన్‌కు వరుసగా కాల్స్ రాక మొదలయ్యింది. తలుపు తెరిస్తే ఆయన గుమ్మం ముందు ఒకరి తర్వాత మరొకరు ఆరుగురు స్విగ్గీ డెలివరీ బాయ్స్ దర్శనమిచ్చారు. మొత్తం 20 లీటర్ల పాలు, 6 కిలోల దోశల పిండి, ఆరు ప్యాకెట్ల పైనాపిల్ సహా ఇతర సరుకులు ఆయన చేతిలో పెట్టారు. యాప్‌లో సాంకేతిక లోపం వల్లే ఇలా జరిగినట్లు తెలుస్తోంది. 'వీటిని నేనేం చేసుకోను?' అంటూ 'ఎక్స్' ద్వారా తన అనుభవాన్ని ప్రణయ్ పోస్ట్ చేశారు. 'పేదలకు పంచిపెట్టండి' అంటూ ఓ నెటిజన్ సూచించారు. ఈ పోస్ట్ ప్రస్తుతం ట్విట్టర్‌లో వైరల్ అవుతోంది. వేలాదిగా వ్యూస్, వందలాదిగా కామెంట్లు వచ్చాయి. దీనిపై స్విగ్గీ స్పందిస్తూ.. అంతరాయానికి చింతిస్తున్నామని పేర్కొంది. మీకు సహకరించడానికి సిద్ధంగా ఉన్నామని, దయచేసి మీ ఆర్డర్ ఐడీని మాకు పంపితే వెంటనే పరిశీలిస్తామని తెలిపింది.

# కోపాన్ని తగ్గించుకోవాలంటే ఇవి పాటించాల్సిందే..





కొంతమందికి ఊరికే కోపం వస్తుంది. కోపం వచ్చిన సమయంలో విచక్షణ కోల్పోతారు. అలాంటప్పుడు ఏం చేస్తామో ఏం తెలియదు. చాలా నష్టపోతారు. అలా కాకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. అవేంటో తెలుసుకోండి. వీటి వల్ల చాలా హెల్ప్ అవుతుంది. ఒత్తిడిగా ఉన్నప్పుడు చాలా మందికి నెగెటీవ్ థాట్స్ వస్తుంటాయి. వాటిని వీలైనంతగా అవాయిడ్ చేయాలి. దీని వల్ల కోపం తగ్గుతుంది. మనస్సులో .. మీ మనస్సుని కంట్రోల్ చేయాలి. ఏవేవో ఆలోచనల కారణంగానే చాలా మందికి కోపం వస్తుంటుంది. అలాంటి ఆలోచనలు రాకుండా మనసుని కంట్రోల్ చేసే ప్రయత్నం చేయాలి. మ్యూజిక్.. మీ మనసుకి సంతోషాన్ని కలిగించే సంగీతాన్ని వినడం మంచిది. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటుంది. కాబట్టి, కోపంగా ఉన్నా, మనసు బాలేకున్నా చక్కని సంగీతం వినండి. మంచి వాతావరణం.. ఒత్తిడి, కోపాన్ని తగ్గించడంలో మరో బెస్ట్ ఆప్షన్ పచ్చని ప్రకృతి. పచ్చని ప్రకృతిలో కాసేపు గడపడం వల్ల మనసు చాలా ప్రశాంతంగా ఉంటుంది. కోపం, ఒత్తిడి తగ్గుతుంది. ప్రతి ఒక్కరికి కూడా ఇష్టమైన కొంత మంది వ్యక్తులు ఉంటారు. మీ మనసు బాలేనప్పుడు వారితో టైమ్ స్పెండ్ చేయండి. వారితో మీ ఆలోచనలని పంచుకోండి. దీని వల్ల మనశ్శాంతిని అందించేందుకు హెల్ప్ చేస్తుంది. నిద్ర.. నిద్ర సరిగ్గా పోకపోవడం వల్ల కూడా ఒత్తిడి పెరుగుతుంది. కాబట్టి, హ్యాపీగా నిద్రపోండి. దీని వల్ల మనసు ప్రశాంతత అందుతుంది. రోజుకి కనీసం 8 గంటలు నిద్రపోవడానికి ప్రయత్నించండి. వర్కౌట్.. మీ మానసిక స్థితిని మెరుగ్గా చేయడం వల్ల ఎక్సర్‌సైజ్ బాగా హెల్ప్ చేస్తుంది. దీని వల్ల మన సమస్యలు చాలా వరకూ దూరమవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా వర్కౌట్ చేయండి. యోగా.. మనస్సుని ప్రశాంతంగా చేయడంలో యోగా కీ రోల్ పోషిస్తుంది. కాబట్టి, యోగాని కూడా ఫాలో అవ్వండి. వీటన్నింటి వల్ల చాలా వరకూ మీరు కోపాన్ని తగ్గించుకోవచ్చు.





# గులాబీ రంగులోకి మార్చే చిట్కాలు..!

మన అందమైన ముఖంలో.. కళ్ల తర్వత ఆకర్షణీయంగా కనిపించేవి పెదాలు. అందమైన, మృదువైన, లేత గులాబీ రంగులో మెరవాలని అందరికీ ఉంటుంది. శరీరంలో వచ్చిన మార్పులను, వాతావరణంలోని మార్పులను పెదవులు ఇట్టే ప్రతిబింబిస్తాయి. శరీర చర్మం కన్నా అధరాలు మరింత సున్నితం. ఇక్కడ మెలనిన్ ఉత్పత్తి అధికమైనప్పుడు, డీహైడ్రేషన్, అలాగే ఎండ, దుమ్మూ, ధూళికి పెదవులు తీవ్రంగా ప్రభావితమవుతాయం టున్నారు నిపుణులు. పెదవుల సంరక్షణను నిర్లక్ష్యం చేస్తే.. నల్లగా, నిర్జీవంగా మారతాయి. నల్లగా మారిన పెదవులను.. తిరిగి గులాబీ రంగులలోకి తీసుకురావడానికి కొన్ని చిట్కాలు సహాయపడతాయి.

నిమ్మరసం, తేనెతో.. మీ పెదవులను తిరిగి మెరిపించడానికి.. తేనె, నిమ్మరసం సహాయపడతాయి. తేనె, నిమ్మరసాన్ని సమభాగాలుగా తీసుకుని మిక్స్ చేయండి. ఆ తర్వాత ఈ మిశ్రమాన్ని పెదవులకు అప్లై చేయండి. నిమ్మరసం డార్క్ స్పాట్‌లను తేలికపరచడానికి సహాయపడుతుంది, తేనె చర్మాన్ని తేమగా, మృదువుగా మారుస్తుంది. వారానికి రెండు సార్లు ఇలా చేస్తే.. గులాబీ రంగులో మెరిసే అదరాలు మీ సొంతం.

కీరా..కీరాను సన్న ముక్కలుగా కట్ చేసి.. మీ పెదవులపై సుమారు 10-15 నిమిషాలు ఉంచండి. కీరాలో నేచురల్ బ్లీచింగ్ గుణాలు ఉంటాయి. ఇది పెదవులపై పిగ్మెంటేషన్ తొలగించడానికి సహాయపడుతుంది.

గులాబీ రేకుల పేస్ట్.. ఫ్రెష్ గులాబీ రేకులను పేస్ట్ చేసి.. మీ పెదాలకు అప్లై చేయండి. దీన్ని 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. గులాబీ రేకుల్లో సహజ సమ్మేళనాలు ఉన్నాయి, ఇవి పిగ్మెంటేషన్‌ను తొలగిస్తాయి.

ఆలివ్ ఆయిల్, షుగర్ స్క్రబ్ ఈ స్క్రబ్ తాయారు చేయడానికి.. కొంచెం చక్కెరలో ఆలివ్ ఆయిల్ నూనెను మిక్స్ చేయండి. ఈ మిశ్రమంతో మీ పెదవులను సున్నితంగా స్క్రబ్ చేయండి. ఆ తర్వాత పెదవులు శుభ్రం చేసుకోండి. ఇది డెడ్ స్కిన్ సెల్స్ ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. మీ పెదవులను మృదువుగా చేస్తుంది, లేత గులాబీ రంగు అందిస్తుంది.

కలబందతో.. ఆరోగ్యం.. అందం.. రెండింటినీ కాపాడటంలో కీలకపాత్ర పోషించే కలబంద పెదవుల అందాన్ని రెట్టింపు చేయడంలోనూ కీలకపాత్ర పోషిస్తుంది. కొద్దిగా కలబంద గుజ్జు తీసుకొని పెదవులకు అప్లై చేసి కాసేపు మృదువుగా మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తూ ఉంటే పెదవులకు తగినంత తేమ అంది పొడిబారకుండా ఉంటాయి. పెదవులపై నలుపు కూడా తొలగుతుంది. తేనెతో.. రోజూ రాత్రి నిద్రపోయే ముందు పెదవులకు కొద్దిగా తేనె రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయం చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల పొడిబారి నల్లగా మారిన పెదవులు తిరిగి మృదువుగా మారతాయి, దీనితో పాటు గులాబీ రంగుతో మరింత అందంగా కనిపిస్తాయి.



# ఈ ఆయిల్ రాస్తే మొటిమలు తగ్గి...



చర్మ సంరక్షణలో అవకాడో ఆయిల్ కూడా చాలా ముఖ్యమైనది. అందుకే ఈ ఆయిల్‌ని ఎన్నో క్రీమ్స్, మాయిశ్చరైజర్స్, సన్‌స్క్రీన్స్‌లో వాడతారు. ఈ ఆయిల్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్స్ ఈ, ఎ, ఢి, లెసిథిన్‌లు ఉంటాయి. ఇవన్నీ కూడా చర్మంతో పాటు జుట్టుకి కూడా మంచిది. దీనిని వాడడం వల్ల పొడి చర్మం ఉన్నవారికి మరీ మంచిది.

హైడ్రేషన్.. విటమిన్ ఇ కాకుండా, ఇందులో పొటాషియం, లెసిథిన్ వంటి ఇతర పోషకాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా చర్మానికి పోషణ, తేమని అందిస్తాయి. ఇది చర్మ బయటి పొరలో పోషకాలను గ్రహించడంలో సాయపడుతుంది. కొత్త చర్మం ఏర్పడేందుకు సాయపడుతుంది. దీనిని రాయడం వల్ల చర్మం కాంతివంతంగా మారుతుంది. ఈ ఆయిల్ వాడడం వల్ల మొటిమలు తగ్గుతాయి. అవకాడో ఆయిల్ ముఖానికి రాసి గోరువెచ్చని నీటితో క్లీన్ చేస్తే చర్మం తేమగా, జిడ్డుగా ఉండదు. కాబట్టి, మొటిమలు తగ్గిపోతాయి. ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు కూడా ఉన్నాయి. ఇది మొటిమలతో సంబంధం ఉన్న ఎరుపు, వాపుని తగ్గించడంలో సాయపడుతుంది.

గోళ్ళ ఆరోగ్యానికి.. అదే విధంగా ఈ ఆయిల్ రాయడం వల్ల గోళ్ళ చుట్టూ ఉన్న చర్మాన్ని మృదువుగా చేసి గోర్లు విరగకుండా చేస్తాయి. దీనిని అప్లై చేయడం వల్ల గోర్లు పెళుసుగా మారవు. అందుకోసం దీనిని గోర్లతో మసాజ్ చేయలి.

ఎండనుంచి రక్షణగా.. ఈ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ గుణాలు సన్‌బర్న్ లక్షణాలను తగ్గిస్తాయి. 2011 అధ్యయనం ప్రకారం నూనెలోని విటమిన్ ఇ, బీటా కెరోటిన్, విటమిన్ డి, ప్రోటీన్, లెసిథిన్, కొవ్వు ఆమ్లాలు చర్మాన్ని నయం చేయడంలో సాయపడతాయి. కొన్ని అధ్యయనాల కారణంగా హానికరమైన యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడతాయి. ఈ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్స్ పుష్కలంగా ఉన్నాయి. వీటి వల్ల తామర, సోరియాసిస్ వంటి చర్మ సమస్యల్ని తగ్గించేందుకు హెల్ప్ చేస్తాయి. అయితే, ఈ ఆయిల్ రాసే మందు ప్యాచ్ టెస్ట్ చేయాలి.

యాంటీ ఏజింగ్.. ఇందులో హెల్దీ ఫ్యాట్స్ చర్మాన్ని యవ్వనంగా ఉంచుతాయి. దీనిని రాయడం వల్ల వృద్ధాప్య సంకేతాలు తగ్గి చర్మం మెరుగ్గా కనిపిస్తుంది. అయితే, దీనికి మరిన్ని పరిశోధనలు అవసరం. దీనిని ముఖానికి ఫేస్‌ప్యాక్‌లా రాయెుచ్చు. లోషన్స్, క్రీమ్స్, జెల్స్‌లో కలిపి రాయెుచ్చు. స్నానం చేసే ముందు మసాజ్ చేయెుచ్చు. అవకాడో గుజ్జు తీసుకుని కూడా మీరు మసాజ్ చేయెుచ్చు. రాత్రి పడుకునేటప్పుడు రాస్తే మంచిది. దీని వల్ల చర్మం పొడిబారకుండా మెరుస్తూ కనిపిస్తుంది. అయితే, వాడే ముందు ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది.

# ఆకలి వేయట్లేదా.. మీ లివర్ ?





లివర్ మన శరీరంలో అతిపెద్ద అవయవం, అంతేకాదు కీలకమైనది కూడా. లివర్ మన శరీరంలో 500 పైగా పనులు నిర్వహిస్తుంది. ఇది మన శరీరం నుంచి విషాన్ని, హానికరమైన పదార్థాలను తొలగిస్తుంది. మన శరీరంలోని జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని లివర్ ఫిల్టర్ చేస్తుంది. ఆహారం జీర్ణం చేయడానికి లివర్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఫ్యాటీ యాసిడ్స్ జీర్ణం కావటానికి సహాయపడుతుంది. ఆహారం జీర్ణం అయిన తర్వాత హార్మోన్, ఎంజైమ్, ప్రోటీన్, కొలస్ట్రాల్‌ను తిరిగి శరీరానికి అందిస్తుంది. లివర్‌ను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. అయితే చాలా మంది దీని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తూ ఉంటారు. దీని ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతే.. తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుంది. లివర్ పనితీరు మందగిస్తే.. మొదట్లోనే కొన్ని సంకేతాలు చూపిస్తాయి. వీటిని ప్రాథమిక దశలోనే గుర్తించి.. చికిత్స తీసుకోవడం మంచిది.

ఆకలి మందగిస్తుంది.. మీ లివర్ పనితీరు మందగిస్తే.. ఆకలి తగ్గుతుంది. తినే విధానంలో మార్పులొస్తాయ్, ఇష్టమైన ఆహారాలపైనా విరక్తి పుడుతుంది. జీవక్రియ, జీర్ణక్రియలో లివర్ కీలకపాత్ర పోషిస్తుంది. లివర్ ఆరోగ్యం సరిగ్గా లేకపోతే.. ఆహారం తినాలనే కోరిక తగ్గుతుంది. మీకూ ఈ లక్షణం ఉంటే.. వైద్య నిపుణులను సంప్రదించడం మేలు.

వాంతులు.. లివర్ సమస్యలు ఉంటే.. వాంతులు, కళ్లు తిరగడం, కండరాల నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. కాలేయం శరీరం నుంచి వ్యర్థ పదార్థాలను, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. లివర్ సరిగ్గా పనిచేయకపోతే.. రక్తప్రవాహంలో విషపదార్థాలు పేరుకుపోతాయ్. దీంతో వికారం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి.

చర్మంపై బొబ్బలు, మచ్చలు.. పోర్ఫిరియా కుటానియా టార్డా అనే సమస్య ఉంటే.. సూర్యరశ్మికి గురైనప్పుడు చర్మంపై బొబ్బలు వస్తాయ్. కొన్ని ప్రోటీన్లు (పోర్ఫిరిన్లు) మీ లివర్ ఏర్పడి.. రక్తం, చర్మంలోకి వెళ్లడం వల్ల ఇది సంభవిస్తుంది. ఈ ప్రోటీన్లు మీ చర్మాన్ని చాలా సున్నితంగా చేస్తాయి, ప్రత్యేకించి మీరు ఎండలో ఉన్నప్పుడు. ఈ అదనపు పోర్ఫిరిన్ చర్మంలో పేరుకుపోతుంది, ఇది చర్మాన్ని సున్నితంగా మార్చి... బొబ్బలు, మచ్చలు ఏర్పడేలా చేస్తుంది.

మెడ నల్లబడిందా.. ఫ్యాటీ లివర్, లివర్ పనితీరులో లోపం, శరీరంలో అధిక ఇన్సులిన్ ఉత్పత్తి అవ్వడం వల్ల.. ఇన్సులిన్ నిరోధకత ఎదురవుతుంది. ఇది అకాంథోసిస్ నైగ్రికన్స్‌కు దారితీస్తుంది. దీని కారణంగా మెడ నల్లబడే అవకాశం ఉంది. రక్తం గడ్డకట్టదు.. రక్తం గడ్డకట్టడానికి అవసరమైన ప్రోటీన్లను ఉత్పత్తి చేయడంలో కాలేయం కీలక పాత్ర పోషిస్తుంది. లివర్ పనితీరులో లోపం ఉంటే.. రక్తం గడ్డకట్టే ప్రోటీన్‌లన్ను ఉత్పత్తి చేసే సామర్థ్యం తగ్గుతుంది. దీని కారణంగా చిన్న గాయాలు కూడా పెద్దగా మారతాయి. అంతేకాకుండా, గాయాల నుంచి ఎక్కువ కాలం రక్తస్రావం జరుగుతుంది.







# ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉంటాయ్..!



ఆకుకూరలు పోషకాల పవర్‌హౌస్. తోటకూర, పాలకూర, మెంతి, బచ్చలి, గోంగూర.. లాంటి ఆకుకూరల్లో పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాల్షియం, ఐరన్, ఫోలేట్, ప్రోటీన్లు, విటమిన్లు వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా వీటిలో ఉన్న ఫైబర్ జీర్ణక్రియకు తోడ్పడుతుంది. వీటిలోని సి, ఇ విటమిన్లు, బీటా కెరొటిన్ కంటిచూపును మెరుగుపరుస్తాయి, యాంటీఆక్సిడెంట్లు గాయాలను తగ్గిస్తాయి. అందుకే.. మన ఆహారంలో తరచూ ఆకుకూరలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. చాలామంది వారానికి సరిపడా ఆకుకూర ఒకేసారి కొనుక్కుంటూ ఉంటారు. అయితే, కొన్ని సార్లు ఫ్రిజ్‌లో పెట్టినా.. ఆకుకూరలు పాడవుతూ ఉంటాయి. కొన్ని సింపుల్ టిప్స్ ఫాలో అయితే, ఆకుకూరలను ఎక్కువ రోజులు స్టోర్ చేసుకోవచ్చు. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

టవల్‌లో చుట్టండి.. ఆకుకూరలు త్వరగా పాడవ్వడానికి ముఖ్యమైన కారణం.. అధిక తేమ. మీరు ఆకుకూరలను స్టోర్ చేసుకోవడానికి, ముందుగా ఆకులు పొడిగా ఉండేలా చూసుకోండి. దెబ్బతిన్న, చెడిపోయిన ఆకులను క్లీన్ చేయండి. ఆ తర్వాత శుభ్రమైన క్లాత్‌లో చుట్టి రిఫ్రిజిరేటరలో పెట్టండి. ఇలా చేస్తే.. ఆకుకూరలు పాడవకుండా ఎక్కువ రోజులు నిల్వ ఉంటాయి. న్యూస్ పేపర్ వాడండి.. మీరు ఆకుకూరలు కొన్న తర్వాత.. ముందుగా వాటిలోని చెడిపోయిన ఆకులను తీసి క్లీన్ చేయండి. ఆ తర్వాత, కాడలు కత్తిరించండి. వీటిని న్యూస్ పేపర్‌లో పెట్టి రోల్ చేయండి. ఈ రోల్‌ను జిప్-లాక్ బ్యాగ్‌లో ఉంచండి. సీల్ చేసే ముందు బ్యాగ్ నుంచి లోపల గాలి లేకుండా చూసుకోండి. ఈ బ్యాగ్‌ను రిఫ్రిజిరేటర్‌లో స్టోర్ చేయండి. ఇలా చేస్తే ఆకుకూరలు వారం అంతా ఫ్రెష్‌గా ఉంటాయి. పండ్లకు దూరంగా పెట్టండి.. యాపిల్స్, అరటిపండ్లు, కివీస్ వంటి పండ్లు ఇథిలీన్ గ్యాస్‌ను రిలీజ్ చేస్తాయి. ఇది పండ్లు, కూరగాయలు సహజంగా పండించడానికి సహాయపడుతుంది. బచ్చలికూర ఎక్కువ రోజులు ఫ్రెష్‌గా ఉండాలంటే.. ఇథిలీన్ గ్యాస్ రిలీజ్ చేసే పండ్లకు దూరంగా గాలి చొరబడని కంటైనర్‌లో స్టోర్ చేయాలి. ఫ్రీజ్ చేయండి.. ఆకుకూరలు ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే.. ఆకులను

# పీరియడ్స్‌లో వచ్చే నొప్పి మాయం..



ఆడవారికి పీరియడ్స్ టైమ్‌లో నొప్పులతో బాధపడతారు. అలాంటప్పుడు కొన్ని యోగాసనాలు సమస్యల్ని దూరం చేస్తాయి. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం.


పీరియడ్స్ టైమ్‌లో చాలా మందిక శరీరంలో నొప్పులు వస్తుంటాయి. ఇలాంటప్పుడు యోగా సమస్యని తగ్గిస్తుంది. ముఖ్యంగా కొన్ని ఆసనాలు చేయడం వల్ల సమస్య చాలా త్వరగా తగ్గిపోతుంది. అవేంటంటే.. బాలాసనం చేయడానికి ముందుగా వజ్రాసనంలో కూర్చోండి. తర్వాత రెండు చేతులని పైకి లేపి ముందుకు వంచండి కిందకి వంగుతూ నుదిటిని నేలకు తాకేలా రెండు చేతులని చాచాలి. ఇలా ఉండగలిగేంతసేపు ఉండాలి. పాదాలను నేలపై చాచి కూర్చొండి. తర్వాత రెండు అరచేతులని నేలపై ఆనించి నడుముని కాస్త పైకి లేపాలి పెల్విక్ ప్రాంతాన్ని బలంగా చేయడానికి చేతులు, మడమలని బలంగా ఉంచాలి.

ఇలా చేయడం వల్ల గర్భాశయం రిలాక్స్ అవుతుంది. దీంతో రక్తప్రసరణ మెరుగవుతుంది. దీనిని ప్లాంక్ పొజిషన్ అని కూడా చేయెుచ్చు. ఈ వర్కౌట్ చేతులు, కాళ్ల ఆధారంగా బరువుని బ్యాలెన్స్ చేస్తుంది. ముందుగా బోర్లా పడుకుని చేతులు, కాళ్ళ ఆధారంగా బరువుని పైకి లేపాలి. అలానే బరువుని బ్యాలెన్స్ చేయాలి. ఈ ఆసనాలు చేస్తే ఎముకలు బలంగా మారతాయి. ముందుగా కాళ్ళని ముందుకు చాచి కూర్చోండి. తర్వాత చేతులతో పాదాలను పట్టుకుంటూ ముందుకు వంగండి. కానీ, తుంటిని, తొడలను వంచొద్దు. పాదాలను తాకేటప్పుడు కూడా శ్వాస పీల్చుకోవాలి. ఎక్కువసేపు ఇదే ఆసనంలో ఉండి సాధారణ స్థితికి రావాలి.ఇలా 5 నుంచి 10 సార్లు చేయాలి.










## బాలకృష్ణ, గోపీచంద్ కాంబినేషన్‌లో

# 111వ సినిమా

## మార్చి నుంచి రెగ్యులర్ షూటింగ్‌కు ప్లాన్

నందమూరి బాలకృష్ణ, గోపీచంద్ మలినేని కాంబినేషన్ అంటేనే బాక్సాఫీస్ వద్ద మాస్ జాతర మొదలైనట్లే. 'వీరసింహా రెడ్డి' వంటి భారీ హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో రాబోతున్న 111వ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. అయితే, ఈ సినిమా షూటింగ్ విషయంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న సస్పెన్స్‌కు ఇప్పుడు తెరపడింది. మొదట ఈ ప్రాజెక్ట్‌ను సుమారు రూ. 170 కోట్ల భారీ బ్జడెట్‌తో ఒక చారిత్రక నేపథ్యం ఉన్న కథతో చేయాలనుకున్నారు. కానీ, ప్రస్తుతం మారిన మార్కెట్ పరిస్థితులు, బ్జడెట్ లెక్కల దృష్ట్యా ఆ కథను పక్కన పెట్టి, బాలయ్య ఇమేజ్‌కు సరిపోయే పక్కా మాస్ యాక్షన్ కథను గోపీచంద్ సిద్ధం చేశారు. ఇటీవలే దర్శకుడు వినిపించిన ఈ కొత్త కథకు బాలయ్య గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో, వచ్చే మార్చి నెల నుంచి ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ 'వృద్ధి సినిమాస్' ధృవీకరించింది. తొలి షెడ్యూల్‌లోనే బాలయ్య మార్క్ అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇక హీరోయిన్ విషయానికి వస్తే, పాత కథ ప్రకారం నయనతారను ఎంపిక చేసినప్పటికీ, ఇప్పుడు కథ మారడంతో ఆమెనే కొనసాగిస్తారా లేక కొత్త హీరోయిన్‌ను తీసుకుంటారా అనే దానిపై సస్పెన్స్ నెలకొంది. ఏదేమైనా, బాలయ్య మార్క్ పవర్‌ఫుల్ డైలాగులు, గోపీచంద్ టేకింగ్ కలిసి మరోసారి బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.




## రాజాసాబ్ నుంచి సహానా సహానా వీడియో సాంగ్ విడుదల


సంక్రాంతి కానుకగా బాక్సాఫీసు ముందుకొచ్చిన చిత్రాల్లో 'ది రాజాసాబ్' ఒకటి. ప్రభాస్ హీరోగా మారుతి తెరకెక్కించిన చిత్రమిది. ఇందులోని మెలొడీ 'సహనా సహనా'

ఫుల్ వీడియో విడుదలైంది. ప్రభాస్- నిధి అగర్వాల్‌పై రూపొందించిన సాంగ్ ఇది. ఈ చిత్రం మంచి టాక్‌తో ప్రభాస్ మేనరిజాన్ని బాగా ఎలివేట్ చేసింది. మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినమా థియేటర్లలో ఆడుతోంది.

## ఎప్రిల్ 10న స్వయంభు విడుదల




యంగ్ అండ్ డైనమిక్ హీరో నిఖిల్ సిద్దార్థ్ కెరీర్‌లోనే మైలురాయిగా నిలిచిపోయే అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'స్వయంభూ' విడుదల తేదీని చింత్రబృందం ప్రకటించింది. ఈ సినిమా విడుదలపై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈ ఏడాది వేసవి కానుకగా, ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ పాన్-ఇండియా చిత్రం గ్రాండ్‌గా విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక విలువలతో తెరకెక్కుతున్న ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా కోసం ప్రేక్షకులు ఎయితో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమా కోసం నిఖిల్ పడుతున్న శ్రమ అంతా ఇంతా కాదు. ఒక యోధుడి పాత్రలో పరకాయ ప్రవేశం చేయడానికి ఆయన తన శరీరాకృతిని పూర్తిగా మార్చుకున్నారు. కేవలం ఫిజిక్ మాత్రమే కాకుండా, యుద్ధ సన్నివేశాల్లో సహజత్వం కోసం విదేశాల్లో కత్తిసాము, గుర్రపు స్వారీ ,విలువిద్యలో ప్రత్యేక శిక్షణ పొందారు. పిక్సెల్ స్టూడియోస్ బ్యానర్‌పై భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజువల్స్ హాలీవుడ్ ప్రమాణాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటాయని సమాచారం. అయితే తాజాగా నిఖిల్ పుట్టినరోజు సందర్భంగా విడుదలైన గ్లింప్స్ ఫస్ట్ లుక్ పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేయగా, ఇప్పుడు రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సినిమాపై అంచనాలను మరో మెట్టు ఎక్కించింది. ఈ చిత్రంలో నిఖిల్ సరసన సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. విజువల్ వండర్‌గా తెరకెక్కుతున్న ఈ చారిత్రక గాథ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏకకాలంలో విడుదల కానుంది.



# నెట్‌ఫ్లిక్స్‌లో 29న


## ఛాంపియన్ విడుదల

తెలంగాణ రాజకార్లను ఎదురొడ్డిన బైరాన్‌పల్లి గ్రామ కథ ఆధారంగా రోషన్ హీరోగా తెరకెక్కిన పీరియాడిక్ యాక్షన్ మూవీ 'ఛాంపియన్' గత డిసెంబరులో బాక్సాఫీసు ముందుకొచ్చి మంచి టాక్ తెచ్చుకుంది. ఇందులోని గిరగిరతో పాటు పాటలు హిట్ అయ్యాయి. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'నెట్‌ఫ్లిక్స్' లో ఈనెల 29 నుంచి స్ట్రీమింగ్ కానుంది. ప్రదీప్ అద్వైతం దర్శకత్వం వహించిన ఈ సినిమాలో అనస్వర రాజన్, అవంతిక, రచ్చరవి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఇందులోని 'గిర గిర గింగిరాగిరే' పాట విశేషంగా అలరించిన సంగతి తెలిసిందే. హైదరాబాద్ సంస్థానం నిజాం నిరంకుశ పాలనలో మగ్గిపోతున్న రోజులవి. రజాకార్ల దౌర్జన్యాలకు తెలంగాణ పల్లెలన్నీ చిగురుటాకులా వణికిపోతుండగా.. బైరాన్‌పల్లి లాంటి కొన్ని ఊళ్లు మాత్రం వీరోచితంగా పోరాడుతూ అందరిలో స్వాతంత్య కాంక్ష రగిలించే ప్రయత్నం చేస్తుంటాయి. అదే సమయంలో సికింద్రాబాద్‌కు చెందిన ఆంగ్లో ఇండియన్ కుర్రాడు మైఖేల్ సి.విలియమ్స్ (రోషన్) ఫుట్‌బాల్ ఆటగాడిగా ఎంతో పేరు తెచ్చుకుంటాడు. తన ప్రతిభతో ఇంగ్లాండ్ మాంచెస్టర్ ఫుట్‌బాల్ క్లబ్‌లో ఆడే అవకాశాన్ని అందుకుంటాడు. కానీ, మైఖేల్ తండ్రి నేపథ్యం కారణంగా తను లీగల్‌గా ఆ దేశానికి వెళ్లే దారులు మూసుకుపోతాయి. దీంతో ఎలాగైనా 20 రోజుల్లో ఇంగ్లాండ్‌కు వెళ్లేందుకు

అక్రమ మార్గం ఎంచుకుంటాడు. కానీ, దారితప్పి బైరాన్‌పల్లికి వెళతాడు? దానికి కారణమేంటి?

ఆ ఊరి వాళ్లతో కలిసి

రజాకార్లపై పోరుకు ఎందుకు సిద్ధమయ్యాడు? బైరాన్‌పల్లి గ్రామస్థుల పోరాటాన్ని అణగదొక్కి.. వాళ్లను అంతం చేసేందుకు ఖాసిం రజ్వీ రంగంలోకి దింపిన బాబు దేశ్‌ముఖ్ (సంతోష్ ప్రతాప్)తో మైఖేల్‌కు ఉన్న విరోధం ఏంటి? అన్నది మిగతా కథ.




## దురంధర్‌ను మించిన బోర్డర్-2

దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కిన 'బోర్డర్ 2' తొలిరోజు కలెక్షన్ల విషయంలో 'ధురంధర్' ను బీట్ చేసింది. శుక్రవారం విడుదలైన 'బోర్డర్ 2' అదే రోజు.. భారతీయ బాక్సాఫీసు వద్ద రూ. 32 కోట్లు (నెట్) కలెక్షన్లు రాబట్టింది. 'ధురంధర్' తొలిరోజు కలెక్షన్లు రూ. 28.60 కోట్లు మాత్రమే. సన్నీ దేవోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్, అహాన్ శెట్టి ప్రధాన పాత్రల్లో అనురాగ్ సింగ్ 'బోర్డర్ 2'ను తెరకెక్కించారు. 1971 ఇండో - పాక్ యుద్ధం నేపథ్యంలో జేపీ దత్తా తెరకెక్కించిన 'బోర్డర్'కు కొనసాగింపుగా వచ్చింది. ఈ సీక్వెల్ 28 ఏళ్ల తర్వాత వచ్చినా ప్రేక్షకాదరణ పొందడం విశేషం. ఈ సినిమా 1971 యుద్ధం తర్వాత జరిగిన మరో కీలకమైన సరిహద్దు పోరాటం చుట్టూ తిరుగుతుంది. మొదటి భాగంలో కేవలం ఆర్మీ పోరాటాన్ని మాత్రమే చూపిస్తే.. ఈసారి ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సంయుక్తంగా చేసిన త్రిముఖ పోరును కళ్లకు కట్టినట్లు ఉద్వేగభరితంగా చూపించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్' రికార్డులు సృష్టించిన సంగతి తెలిసిందే. గతేడాది డిసెంబరు 5న విడుదలైన ఈ సినిమా రూ. 1300? కోట్లు రాబట్టింది. అత్యధిక వసూలు చేసిన బాలీవుడ్ చిత్రాల జాబితాలో రెండో స్థానం, అత్యధిక కలెక్షన్లు రాబట్టిన భారతీయ సినిమా లిస్ట్‌లో నాలుగులో స్థానంలో నిలిచింది. తొలిరోజు కలెక్షన్ల హవాని బట్టి ఈ 'ధురంధర్' రికార్డును 'బోర్డర్ 2' అధిగమించే అవకాశాలున్నాయని సినీ వర్గాల టాక్.

## హీరోలుగా ఎంట్రీ ఇస్తున్న డీఎస్పీ, లోకేశ్ కనగరాజ్



తెర వెనక సత్తా చాటిన ఎందరో సాంకేతిక నిపుణులు, డైరెక్టర్లు తెర పైనా సందడి చేశారు. నటులుగానూ తమదైన ముద్ర వేశారు. ఇదే దారిలో ఇప్పుడు మరికొందరు హీరోలుగా పరిచయం కానున్నారు. రెండు దశాబ్దాలకు పైగా తన సంగీతంతో శ్రోతలను ఉర్రూతలూగిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ ఎల్లమ్మ' మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు. డప్పు కళాకారుడిగా ఆయన నటిస్తున్నారు. 'బలగం' తర్వాత వేణు యెల్దండి తెరకెక్కిస్తున్న చిత్రమిది. తెలంగాణ గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ చిత్రానికి సంగీతం కూడా డీఎస్పీనే అందిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో ప్రకటించనున్నారు. ఈ సినిమా చిత్రీకరణ దశలో ఉంది. 'ఖైదీ', 'విక్రమ్' తదితర చిత్రాలతో తెలుగు ప్రేక్షకులనూ థ్రిల్ చేసిన కోలీవుడ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ'. వామికా గబ్బీ హీరోయిన్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తున్నారు. రొమాంటిక్- యాక్షన్ నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ'తో ప్రేక్షకులతోపాటు సినీ ప్రముఖుల దృష్టిని ఆకర్షించిన మలయాళ దర్శకుడు అభిషన్ జీవింత్ ఈ మూవీలో ఓ పాత్ర పోషించిన ఆయన.. 'విత్ లవ్' తో హీరోగా మారారు. ఈ రొమాంటిక్ డ్రామాలో అనస్వర రాజన్ హీరోయిన్. మదన్ దర్శకుడు. ఈ సినిమా ఫిబ్రవరి 6న తెలుగులోనూ విడుదల కానుంది. కొరియోగ్రాఫర్ యశ్ హీరోగా 'ఆకాశం దాటి వస్తావా' సినిమాని 'దిల్ రాజు ప్రొడక్షన్స్' సంస్థ గతంలో ప్రకటించింది. ఈ మేరకు ఓ వీడియోనూ విడుదల చేసింది. కానీ, తర్వాత ఎలాంటి అప్‌డేట్ లేదు. ఈ విభిన్న ప్రేమకథా చిత్రానికి శశికుమార్ దర్శకుడు. ÷ట్ మాస్టర్ పీటర్ హెయిన్ మూవీ కూడా అంతే. అనౌన్స్ చేసి చాలాకాలమైనా మరో అప్‌డేట్ లేదు. ఈ చిత్రానికి మా వెట్రి దర్శకుడు. టైటిల్ ఇంకా ఖరారు కాలేదు.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.